జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 17 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 248 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



## 'ట్రైలర్ మాత్రమే చూశారు.. పాక్ తీరు మారకపోతే పూర్తి సినిమా చూపిస్తాం

- పాకిస్తాన్‌పై భారత్ విజయానికి ఎయిర్‌బేస్ సాక్ష్యం
- పహల్గాం దాడి, ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా చూసింది
- పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేశాం
- బోర్డర్ దాటకుండానే పాక్ ఉగ్ర శిబిరాలను నాశనం చేశాం

## సత్తా చాటిన ఆకాశ్

- భారత్‌పై పాక్ ప్రయోగించిన డ్రోనులు, క్షిపణలతోపాటు మైక్రో యూఏవీలను సైతం ఈ క్షిపణి అడ్డుకొంది
- వాతావరణం, భూభాగంతోపాటు రాడార్ నుంచి డేటాను సంగ్రహించి అప్పటికప్పుడు స్వయంగా నిర్ణయం తీసుకుని ఈ దాడులను ఈ క్షిపణులు తిప్పికొట్టాయి

## విశాఖలో నిర్వహించే యోగా డే

# రికార్డు సృష్టించాలి

- జూన్ 21న యోగా డే కార్యక్రమానికి ప్రధాని మోదీ రాక
- ఆర్.కె. బీచ్ వద్ద లక్షల మందితో యోగాసనాలు
- అధికారుల సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

విశాఖపట్నంలో జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం రికార్డు సృష్టించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. యోగా డే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న దృష్ట్యా చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యాచరణపై క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా తీసుకున్నారు. 'జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రధాని వస్తున్న ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు..రాష్ట్రంలో యోగా అభ్యాసానికి ఇది నాంది పలకాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. కనీసం రెండు కోట్లమందికి ఈ కార్యక్రమం చేరాలి. 'యోగాంధ్ర-2025' - మిగతా3లో



## కుట్రతోనే లిక్కర్ స్కామ్ అంటూ

# అక్రమ కేసు

- వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం
- రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు
- ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేధింపులు
- ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోము
- ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతాం
- :మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్



## భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలు ప్రదర్శించాయి

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నాం
- సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నాం
- భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

## తుల్‌బుల్‌పై ఒమర్, మెహబూబా

# మాటల తూటాలు

- అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అవమానవీయం
- ఈ ప్రాజెక్టు పూర్తయితే నావిగేషన్ కోసం జీలంను ఉపయోగించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది
- దిగువన ఉన్న విద్యుత్ ప్రాజెక్టుల్లో విద్యుదుత్పత్తి మెరుగుపడుతుంది"

## మద్యం కుంభకోణం కేసులో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్




- 3 రోజుల పాటు ప్రశ్నించిన సిట్ బృందం
- వీరిద్దరూ ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు.
- ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు
- వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం



## భారత్ వ్యూహాత్మక సత్తాను ఆపరేషన్ సిందూర్ చాటింది

- కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా
- దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణ
- ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ (ఎంఏసీ) పనిచేస్తుంది
- దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమచార మార్పిడి, సమన్వయానికి ఎంఏసీ కృషి చేస్తుంది

# భారతమాత కీర్తి పతకాన్ని చాటుతూ..



- 5000 మందితో భారీ తిరంగా ర్యాలీ..
- తీవ్రవాదం రూపంలో ఎవరూ దేశంలో అడుగుపెట్టినా వారికదే చివరిరోజు
- ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ: సీఎం చంద్రబాబు
- సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దు: పవన్ కల్యాణ్
- పాకిస్థాన్‌కు ధీటుగా జవాబు ఇచ్చాం: దగ్గుబాటి పురంధేశ్వరి

**విజయవాడ**

భారతమాత కీర్తి పతకాన్ని చాటుతూ తిరంగా ర్యాలీ చేపట్టామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తీవ్రవాదం రూపంలో ఎవరూ దేశంలో అడుగుపెట్టినా వారికదే చివరిరోజు అని హెచ్చరించారు. జాతి పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. విజయవాడలో ఇవాళ(శుక్రవారం) భారీ తిరంగా ర్యాలీని కూటమి నేతలు నిర్వహించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకూ ఈ ర్యాలీ కొనసాగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద తిరంగా ర్యాలీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, - మిగతా3లో

## రక్షణ రంగ బలోపేతంపై కేంద్రం ఫోకస్

- డిఫెన్స్‌కు బడ్జెట్‌లో మరో రూ.50వేల కోట్లు పెంపు..!
- డిఫెన్స్‌కు కేటాయించే బడ్జెట్‌ను మరింత పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం
- పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రూ.50వేల కోట్లకు సంబంధించిన సప్లిమెంటరీ పద్దును కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది



# తుల్‌బుల్‌పై ఒమర్, మెహబూబా మాటల తూటాలు





**శ్రీనగర్:** సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన నేపథ్యంలో వులర్ సరస్సుపై గతంలో తలపెట్టిన 'తుల్‌బుల్' నేవిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరించే ఆలోచనలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఉంది. అయితే, ఒమర్ అబ్దుల్లా అభిప్రాయంతో జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ విభేదించారు. దీంతో శుక్రవారంనాడు ఈ ఇద్దరు నేతల మధ్య సోషల్ మీడియా 'ఎక్స్'లో మాటల యుద్ధం చోటుచేసుకుంది. అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అవమానవీయమని ఒమర్‌ను మెహబూబా ముఫ్తీ విమర్శించగా, సరిహద్దుకు అవతల ఉన్నవారి కోసం ఆలోచిస్తూ చీప్ పబ్లిసిటీకి ముఫ్తీ ప్రయత్నిస్తున్నారని ఒమర్ తప్పుపట్టారు. 'ఉత్తర కశ్మీర్‌లో ఉలర్ సరస్సు ఉంది. వీడియోలో చూస్తున్న సివిల్ వర్క్‌లు తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించినవి. ఈ పనులు 1980లో మొదలయ్యాయి. సింధూ జలాల ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ పాకిస్థాన్ తెచ్చిన ఒత్తిడితో దానిని నిలిపివేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నావిగేషన్ కోసం జీలంను ఉపయోగించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. దిగువన ఉన్న విద్యుత్ ప్రాజెక్టుల్లో విద్యుదుత్పత్తి మెరుగు పడుతుంది" అని ఒక ట్వీట్‌లో ఒమర్ తెలిపారు.

**బాధ్యతలేని డిమాండ్**

కాగా, ఒమర్ అబ్దుల్లా అభిప్రాయాన్ని మెహబూబా ముఫ్తీ తప్పుపట్టారు. "భారత్-పాక్ మధ్య ఉద్రిక్తల నేపథ్యంలో తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరిస్తామంటూ సీఎం చెప్పడం దురదృష్టకరం. జమ్మూకశ్మీర్‌లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయి తీవ్ర నష్టంతో కడగండ్ల పాలైన పరిస్థితిలో సీఎం వ్యాఖ్యలు ప్రమాదకరంగా, ఉగ్రికత్తలు రెచ్చగొట్టేలా ఉన్నాయి. అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అమానవీయం. ద్వైపాక్షిక అంశాలను అంతర్జాతీయంగా మార్చే ప్రమాదం కూడా ఉంది" అని ముఫ్తీ ట్వీట్ చేశారు.

**తిరిగి స్పందించిన ఒమర్**

పీడీపీ చీఫ్ ట్వీట్‌పై ఒమర్ తిరిగి స్పందించారు. "సింధూ జలాల ఒప్పందం (ఐడబ్ల్యూటీని)తో జమ్మూకశ్మీర్‌కు చారిత్రక ద్రోహం జరిగింది. ఇది జమ్మూకశ్మీర్ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధం. ఈ ఒప్పందాన్ని నేను మొదట్నించీ వ్యతిరేకిస్తున్నాను. ఇక ముందు కూడా ఇదే వైఖరిని కొనసాగిస్తాం. అయితే, దీనిని ఒప్పుకునేందుకు మీరు (మెహబూబా) సిద్ధంగా లేరు, సరిహద్దుకు ఆవల ఉన్నవారి ప్రయోజనాల కోసం చౌకబారు పబ్లిసిటీ ప్రయత్నంలో ఉన్నారు. ఇది చాలా దురదృష్టకరం" అని ఒమర్ రీట్వీట్ చేశారు.

**కాలమే చెబుతుంది..**

మరోవైపు, ఒమర్ వ్యాఖ్యలపై మెహబూబా వెంటనే స్పందించారు. ఎవరిని ఎవరు బుజ్జగించే పని చేస్తున్నారో కాలమే చెబుతుందన్నారు. తాము అంకితభావంతో ఉన్నామని, ఇది నిరూపించుకోవడానికి ఉద్రిక్తతలు సృష్టించాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని తెలిపారు.

# రక్షణ రంగ బలోపేతంపై కేంద్రం ఫోకస్




పాక్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత రక్షణ శాఖను మరింత బలోపేతం చేయడంపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. డిఫెన్స్‌కు కేటాయించే బడ్జెట్‌ను మరింత పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం. 'ఆపరేష్ సిందూర్' అనంతరం రక్షణ రంగానికి 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పద్దు కంటే రూ.50,000 కోట్ల మేర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేపట్టే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రూ.50వేల కోట్లకు సంబంధించిన సప్లిమెంటరీ పద్దును కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది బడ్జెట్‌లో రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణ రంగానికే కేటాయించారు. ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 9.53% ఎక్కువ. ఇప్పుడు అదనపు కేటాయింపులతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్‌లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఈ మేరకు ఆలోచన చేసినట్లు తెలిసింది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాల్లో రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగింది. 2014-15 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.2.29 లక్షల కోట్లు కేటాయించారు. అది ఈ ఏడాదికి రూ.6.81 లక్షల కోట్లకు చేరింది. తాజా నిర్ణయంతో రూ.7 లక్షల కోట్లు దాటే అవకాశం ఉంది. అయితే, తాజా పెంపుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదించింది.

# సత్తా చాటిన ఆకాశ్




**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడి కారణంగా భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అలాంటి వేళ.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అందుకు ప్రతిగా భారత్‌లోని సరిహద్దులుగా ఉన్న రాష్ట్రాలే లక్ష్యంగా పాక్ క్షిపణలు, డ్రోనులతో దాడులు నిర్వహించింది. ఈ దాడులను భారత సైన్యం తిప్పికొట్టింది. భారత్ అంబులపొదిలోని ఆకాశ్ క్షిపణి ద్వారానే ఇది సాధ్యమైందనే వాదన సర్వత్ర వినిపిస్తోంది. ఈ తరహా క్షిపణిని ఇప్పటి వరకు చూడలేదని శత్రు దేశమైన పాకిస్థాన్ సైతం ప్రకటించిందంటే.. ఆకాశ్ పవర్ ఏమిటో అర్థమవుతోంది. ఈ ఆకాశ్ క్షిపణి హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ సంస్థలో తయారయింది. ఈ ఆకాశ్ క్షిపణి తయారికి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా శాస్త్రవేత్త డాక్టర్ ప్రహ్లాద రామారావు వ్యవహరించారు. ఆ ఆకాశ్ క్షిపణికి సంబంధించిన పలు కీలక అంశాలు.. మే 9, 10 తేదీల్లో.. అది రాత్రి వేళల్లో భారత్ మిలటరీ, పౌరులు నివసించే ప్రాంతాలే లక్ష్యంగా పాకిస్థాన్ క్షిపణులతో దాడులు చేసింది. ఈ దాడులను ఆకాశ్ క్షిపణులు తిప్పికొట్టాయి. భారత్‌పై పాక్ ప్రయోగించిన డ్రోనులు, క్షిపణలతోపాటు మైక్రో యూఏవీలను సైతం ఈ క్షిపణి అడ్డుకొంది. వాతావరణం, భూభాగంతోపాటు రాడార్ నుంచి డేటాను సంగ్రహించి అప్పటికప్పుడు స్వయంగా నిర్ణయం తీసుకుని ఈ దాడులను ఈ క్షిపణులు తిప్పికొట్టాయి. దీంతో క్షిపణుల పని తీరు చూసి.. పాకిస్థాన్ సైతం ఒకింత ఆశ్చర్యాన్ని ప్రకటించడం గమనార్హం. ఆకాశ్ అనేది ఆత్మ నిర్భర భారత్‌ను ప్రదర్శించే పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు. ఇక చైనా నుంచి పాకిస్థాన్ దిగుమతి చేసుకున్న హెచ్‌క్యూ 9, హెచ్‌క్యూ 16 క్షిపణులను భారత్‌కు చెందిన ఆకాశ్ క్షిపణిలు ధ్వంసం చేశాయి. ఆకాశ్ క్షిపణి వ్యవస్థ పూర్తిగా స్వయం ప్రతిపత్తి కలిగిన రక్షణ వ్యవస్థ. ఆ క్రమంలో శత్రు దేశాల ఎయిర్ క్రాఫ్ట్‌లు, డ్రోనులు, క్షిపణులను పసిగట్టడంలో ఆకాశ్‌కు ఆకాశే సాటి. రాడార్ సిస్టమ్స్, సెన్సార్లు, కమ్యూనికేషన్ టెక్నాలజీ తదితర అంశాలు ఈ క్షిపణులతో అనుసంధానించాయి. దీంతో రియల్ టైమ్ మల్టీ సెన్సార్డ్ డేటా ప్రాసెసింగ్‌తోపాటు దాడి తీవ్రతను అంచనా వేయగలదు. ఏ దిశ నుంచి దాడులు సంభవించినా.. వాటిని ఒకే సారి ఛేదించగలగడం ఈ ఆకాశ్ క్షిపణుల యొక్క ప్రత్యేకత.

## 70 ఏళ్ల వ్యక్తి కాలినడకతో కేదార్‌నాథ్‌కు..!




మనిషి సంకల్పం ముందు ఏదైనా చిన్నబోవాల్సిందే. అలాంటి ఉదంతాలు ఎన్నో కోకొల్లలుగా జరిగాయి. వాటన్నింటిని తలదన్నేలా అంతకు మించి..అనే అజేయమైన సాహసానికి తెరతీశాడు ఈ 70 ఏళ్ల వృద్ధుడు. అతడి చేసిన ఘనకార్యం ఏంటో తెలిస్తే.. ఇదేలా సాధ్యం అనే ఆశ్చర్యం కలగకమానదు. కర్ణాటకలోని కలబురగి (గుల్బర్గా) జిల్లాకు చెందిన 70 ఏళ్ల వృద్ధుడు ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ధామ్‌కు కాలినడకన వచ్చాడు. ఎన్నో వేల కిలోమీటర్లు నడిచి మరీ కేదార్‌నాథ్ స్వామిని దర్శించుకున్నారాయన. ఆ వృద్ధ భక్తుడు తన తోటి యాత్రికుల బృందంతో కలబురగి నుంచి ఈ యాత్ర చేసినట్లు తెలిపారు. తాము మార్చి 3న యాత్రని ప్రారంభించి మే 1న కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రానికి చేరుకున్నామని అన్నారు. అంటే దాదాపు రెండు నెలల్లో వివిధ మైదానాలు, అడవులు, పర్వత మార్గాల గుండా సుమారు 2,200 కిలోమీటర్ల అసాధారణ యాత్రను చేశారు వారంతా. అంతేగాదు ఆ వృద్ధుడు ఇదంతా మన ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి అని అంటున్నారాయన. దైవం ఆశీస్సులు ఉంటే ఎంత కఠినతరమైన ?ప్రయాణమైనే చిటికెలో సాధ్యమైపోతుందని ధీమాగా చెబుతున్నాడు ఆ వృద్ధుడు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియో ఎంతో మంది నెటిజన్ల మనసును కదిలించింది. ధృడ సంకల్పం, అజేయమైన భక్తి..అనితరసాధ్యమైన ఓర్పుని అందిస్తాయనడానికి ఆ వృద్ధుడే ఉదహారణ అని ప్రశంసిస్తూ పోస్టులు పెట్టారు.

## ట్రైలర్ మాత్రమే చూశారు..
## పాక్ తీరు మారకపోతే పూర్తి సినిమా చూపిస్తాం



**గాంధీనగర్:** ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ట్రైలర్ మాత్రమే చూశారు. పాక్ తీరు మార్చుకోకపోతే సినిమా చూపిస్తాం' అంటూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం గుజరాత్‌లోని భుజ్ ఎయిర్ బేస్‌లో ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఎయిర్ వారియర్స్‌తో రాజ్‌నాథ్ భేటీ అయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఎయిర్ వారియర్స్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం, ఆయన మీడియా మాట్లాడారు. పాకిస్తాన్‌పై భారత్ విజయానికి ఎయిర్‌బేస్ సాక్ష్యం.పహల్గాం దాడి, ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా చూసింది. పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేశాం. బ్రహ్మోస్ మిస్సైల్ పవరేంటో పాకిస్తాన్‌కు చూపించాం. బోర్డర్ దాటకుండానే పాక్ ఉగ్ర శిబిరాలను నాశనం చేశాం. పాకిస్తాన్ ముఖ్య ఉగ్ర కేంద్రాన్ని ధ్వంసం చేశాం. నయా భారత్ ఎంటో ప్రపంచానికి తెలిసింది. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజహార్‌కు పాక్ రూ.14కోట్లు ఇచ్చింది. ప్రపంచానికి మన సత్తా ఏంటో కళ్లకు కట్టేలా చూపించాం. మన వాయిసేన అసమాన ప్రతిభ కనబర్చి ప్రత్యర్థులను వణికించింది. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఫండింగ్ చేస్తోంది. ఇది ఒక ట్రైలర్ మాత్రమే.. పాక్‌కు అసలు సినిమా ముందుంది' అంటూ రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.

## భారత్ వ్యూహాత్మక సత్తాను
## ఆపరేషన్ సిందూర్ చాటింది



న్యూఢిల్లీ: జాతీయ భద్రత, ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతకు భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో కొత్త మల్టీ-ఏజెన్సీ సెంటర్‌ను శుక్రవారం నాడు అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణనని చెప్పారు. ఈ ఆపరేషన్ విజయవంతానికి ప్రధానమంత్రి మోదీ దృఢ సంకల్పం, కచ్చితమైన, సకాలంలో అందిన ఇంటెలిజెన్స్ సమాచారం, భారత సాయుధ బలగాల సత్తా కారణాలని ప్రశంసించారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఆధ్యర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ (ఎంఏసీ) పనిచేస్తుంది. దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమాచార మార్పిడి, సమన్వయానికి ఎంఏసీ కృషి చేస్తుంది. అంతర్గత, బహిర్గత ముప్పును అంచనా వేసి, ఆ ముప్పును నివారించేందుకు అవసరమైన రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్, సత్వర స్పందన మెకానిజం, ఇంటర్-ఏజెన్సీ సినర్జీ మెరుగుపరిచేందుకు ఈ వ్యవస్థ ఎంతో ఉపకరిస్తుందని అంచనా వేస్తున్నారు.

**'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'లో గాయపడిన వారి పరామర్శ..**

దీనికి ముందు, ఇటీవల ముగిసిన నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్.. 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'లో గాయపడిన ఐదుగురు భద్రతా సిబ్బందిని అమిత్‌షా పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స, క్షేమ సమాచారాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ట్రౌమా సెంటర్‌లో వీరు చికిత్స పొందుతున్నారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కరెగుట్ట హిల్స్‌లో బలగాలు ఈ ఆపరేషన్ నిర్వహించాయి. మావోయిస్టులపై జరిగిన ఈ అతిపెద్ద ఆపరేషన్ 21 రోజులపాటు సాగింది. పలువురు వాంటెడ్ కమాండర్స్‌తో సహా 31 మంది టాప్ నక్సలైట్లను ఈ ఆపరేషన్‌లో బలగాలు మట్టుబెట్టాయి. ఈ ఆపరేషన్‌లో అసిస్టెంట్ కమాండంట్ సాగర్ బొరాడే (204 కోబ్రా బెటాలియన్), హెడ్ కానిస్టేబుల్ మునీశ్ చంద్ శర్మ (203 కోబ్రా), కానిస్టేబుల్ ధను రామ్ (204 కోబ్రా), కానిస్టేబుల్ కృష్ణ కుమార్ గుర్జర్ (196 సీఆర్‌పీఎఫ్), కానిస్టేబుల్ సంతోశ్ మురమి (డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, ఛత్తీస్‌గఢ్ పోలీస్) ఉన్నారు. దేశంలో నక్సల్స్ నిర్మూలనకు చేపట్టిన మిషన్‌లో 'ఆపరేషన్ బ్లాక్‌ఫారెస్ట్' సాధించిన విజయం చారిత్రకమని, ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో 2026 మార్చికల్లా దేశంలో నక్సల్స్ నిర్మూలనకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్రమంత్రి అమిత్‌షా పునరుద్ఘాటించారు

## భారత ఆర్మీపై వివాదాస్పద వ్యాఖ్యలు..
## ఈసారి డిప్యూటీ సీఎం

భోపాల్: కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చిక్కుల్లో పడ్డారు. తాజాగా ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ఇండియన్ ఆర్మీపై చేసిన వ్యాఖ్యలు సైతం రాజకీయ దుమారం రేపుతున్నాయి. "భారత ఆర్మీతో సహా యావద్దేశం నరేంద్ర మోదీ పాదాలకు మొక్కాలి" అని దేవ్డా అన్నారు. జబల్‌పూర్‌లో జరిగిన పౌర రక్షణ వలంటీర్ల శిక్షణా శిబిరంలో జగదీష్ దేవ్డా మాట్లాడుతూ, పహల్గాం ఉగ్రవాదులకు మోదీ దీటుగా జవాబిచ్చారని ప్రశంసించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ తీసుకున్న నిర్ణయానికి యావద్దేశంతో పాటు, మిలటరీ మొత్తం ఆయన పాదలకు మొక్కాలని అన్నారు. ముఖ్యంగా మోదీ సారథ్యంలో పాక్ ఉగ్రవాదులపై తీసుకున్న నిర్ణయాత్మక చర్యలను ఎంత పొడిగినా తక్కువేనని చెప్పారు. పహల్గాంలో ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా టూరిస్టులను వారి భార్యాపిల్లల కళ్లముందే మతం అడిగి మరీ కాల్చిచంపారని, ఇలాంటి కిరాతకులకు బదులిచ్చి తీరాల్సిందేనని అన్నారు. మిలిటెంట్లు, వారి మద్దతుదారులను మట్టుబెట్టేంత వరకూ దేశం విశ్రమించకూడదని చెప్పారు. దేవ్డా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని, సిగ్గుచేటని మండిపడ్డారు. "మహిళా సైనికులపై మధ్యప్రదేశ్ మంత్రి ఒకరు మొదట అవమానకర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం మన సాయుధ బలగాలను అవమానిస్తూ మాట్లాడారు. యావద్దేశం మన జవాన్ల సాహసాలను అభినందిస్తోంది. కానీ బీజేపీ నేతలు మాత్రం జవాన్ల సాహసాలను నిరంతరం కించపరుస్తూనే ఉన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడిన నేతలను ఆ పార్టీ శిక్షించడానికి బదులు, వారికి కొమ్ము కాస్తోంది. ఇలాంటి వ్యాఖ్యలు ద్వారా దేశ ప్రజలకు, జవాన్లకు బీజేపీ ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటోంది?" అని సోషల్ మీడియా పోస్ట్‌లో ప్రియాంక ప్రశ్నించారు.

# కుట్రతోనే లిక్కర్ స్కామ్ అంటూ అక్రమ కేసు

**కాకినాడ:** తమ ప్రభుత్వ హయాంలో పూర్తి పారదర్శకంగా అమలు చేసిన మద్యం విధానంపై, ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు చేస్తూ,వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టే లక్ష్యంతో పని చేస్తోందని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాల్లో నిజంగా తప్పు జరిగి ఉంటే, నిష్పాక్షికంగా జరిపే ఎలాంటి విచారణనైనా స్వాగతిస్తామని ఆయన వెల్లడించారు. కానీ రాజకీయ దురుద్దేశాలతో తప్పుడు విచారణల పేరుతో వేధింపులకు పాల్పడితే సహించేది లేదని, ప్రభుత్వ తీరును ప్రజల్లో ఎండ గడతామని కాకినాడలో మీడియాతో మాట్లాడిన బొత్స సత్యనారాయణ తేల్చి చెప్పారు. బొత్స ఇంకా ఏం మాట్లాడారంటే..

**కూటమి ప్రభుత్వం దారుణ వ్యవహారం**

కూటమి ఏడాది పాలనలో పార్టీల హనీమూన్ ముగిసింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం పూర్తిగా తుంగలో తొక్కింది. కూటమి పాలనలో అవినీతి, దోపిడీ తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు. రాజకీయ కక్ష సాధింపులకే మొత్తం సమయాన్ని వెచ్చిస్తున్నారు. ఎన్నికల మందు ఆర్భాటంగా ప్రచారం చేసిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకుండా తప్పించుకుంటున్నారు. మహిళలకు ఉచిత బస్సు, రైతులకు పెట్టుబడి సాయం, ప్రతి కుటుంబానికి ఏటా మూడు ఉచిత సిలిండర్లు, ఏటా 4 లక్షల ఉద్యోగాలు లేదా ప్రతి నెలా ఒక్కో నిరుద్యోగికి రూ.3 వేల భృతి, ఆడబిడ్డ నిధి కింది ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు. కానీ, ఏడాది గడుస్తున్నా వాటిలో ఏదీ అమలు చేయడం లేదు. మరోవైపు ఎక్కడికక్కడ విచ్చలవిడిగా అంతులేని అవినీతి. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా కేవలం 99 పైసలకే దాదాపు 3 వేల కోట్ల విలువైన భూముల అప్పగింత. ఇంకా కాకినాడలో బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారంటూ.. 'సీజ్ ది షిప్' అని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నానా హంగామా చేశారు. ఒక్క బియ్యం గింజ కూడా అక్రమంగా రవాణా చేయడానికి వీలులేదని అన్నారు. కానీ ఒక్క దానిపైనా చర్యలు లేవు. పోలీసుల జులుంతో ప్రభుత్వాన్ని నడిపించాలని చూస్తున్నారు. అందుకే ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని ప్రయత్నిస్తున్నారు.

**తెచ్చిన అప్పులు దేనికి ఖర్చు చేశారు?**

ఏడాది పాలనలోనే ఏకంగా రూ.1.59 లక్షల కోట్లు అప్పులు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంతలా ఏడాదిలో అప్పులు చేయలేదు. ఇంత అప్పులు తెచ్చి ఏ ప్రజా సంక్షేమ కార్యక్రమానికి ఖర్చు చేశారు? మా హయాంలో అప్పులు చేసినా, వివిధ పథకాల కింద రూ.2.73 లక్షల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) రూపంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశాం. మరి కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు దేనికి వినియోగించారో చెప్పాలి. సంపద సృష్టిస్తాను. అది తనకు బాగా తెలుసు అని ప్రచారం చేసిన చంద్రబాబు, మరి ఇన్ని అప్పులు, ఇంత తక్కువ సమయంలో ఎందుకు చేశారు? అప్పు చేయడం. ప్రచార ఆర్భాటాలకు ఖర్చు చేయడం చంద్రబాబుకు బాగా అలవాటు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కొంత అప్పు చేసినా, ఆ ఖర్చులకు ఒక అర్థం ఉంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, తీర ప్రాంతాల్లో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, బోగాపురం ఎయిర్‌పోర్ట్.. ఇలా ఉత్పాదకతకు దోహదం చేసే వాటికి ఖర్చు చేశాం. మాట ఇస్తే, దాన్ని తప్పకుండా నెరవేర్చాలనేది జగన్‌గారి విధానం. అందుకే ఎన్నికల ముందు, టీడీపీ కూటమి మాదిరిగా, అడ్డగోలు హామీలు ఇవ్వలేదు.

**పార్టీ కార్యాచరణ. నిర్ణయాలు**

వైఎస్సార్‌సీపీ అయిదు జిల్లాల ముఖ్య నేతలతో శుక్రవారం సమావేశం నిర్వహించాం. భవిష్యత్తులో అన్ని జిల్లాల్లో సంస్థాగతంగా క్షేత్రస్థాయి నుంచి పార్టీ కమిటీల ఏర్పాటు, ప్రతి జిల్లాలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహణపై నిర్ణయం తీసుకున్నాం. అలాగే గోదావరి జిల్లాల్లో ధాన్యం సేకరణపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించడంతో పాటు, తీర ప్రాంతాల్లోని ఆక్వా రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని నిర్ణయించడం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట ప్రాంతంలో పొగాకు రైతులు మద్దతు ధర లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోనూ పొగాకు రైతులు ఇదే సమస్యలపై ఇబ్బంది పడుతున్నారు. దీనిపై పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్, పొగాకు రైతులను కలిసి నేరుగా వారితో మాట్లాడనున్నారు. తదుపరి పొగాకు కొనుగోళ్ళపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పార్టీ పరంగా కార్యాచరణను ఖరారు చేయడం జరుగుతుంది. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో పొగాకు మద్దతు ధర లభించని సందర్భంగా మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నాం. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం దీనికి భిన్నంగా రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఆ మొద్దునిద్ర నుంచి ప్రభుత్వాన్ని మేల్కొలిపేందుకు రైతుల పక్షాన పోరాడతామని బొత్య సత్యనారాయణ హెచ్చరించారు.

# భారతమాత కీర్తి పతకాన్ని చాటుతూ..

-**మొదటిపేజీ తరువాయి**

కార్యకర్తలు, విజయవాడ నగరవాసులు భారీగా పాల్గొన్నారు. జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీకి నగరవాసులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలకు దేశం సిద్ధమని, ఇదే ప్రపంచంలోని ఉగ్రవాదులకు హెచ్చరిక కావాలని చంద్రబాబు అన్నారు.

**ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ: సీఎం చంద్రబాబు**

ఈ సందర్భంగా భారత రక్షణ దళాలకు సీఎం చంద్రబాబు సెల్యూట్ చేశారు. పహల్గామ్ ఘటనలో ఆడబిడ్డల కుంకుమ చెరిపేసిన వాళ్లు ఈ భూమ్మీద ఉండకూడదనే ఆపరేషన్ సిందూర్ చేపట్టారని ఆయన తెలిపారు. ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. త్రివర్ణ పతాక రూపశిల్పి ఈ ప్రాంతం వారేనని గుర్తుచేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్‌కు నివాళులు అర్పించారు చంద్రబాబు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు భారతదేశాన్ని ఏం చేయలేవని ధీమా వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారిని తుదముట్టించాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నిర్ణయాలను మోదీ తీసుకుంటారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దు: పవన్ కల్యాణ్**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశంలో పాకిస్థాన్ వల్ల ఎప్పుడు ప్రశాంతత చూడలేదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతుంటే పాకిస్థాన్ చూసి ఓర్వలేక పోతుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే బోర్డర్‌లో దేశాన్ని కాపాడుతున్న సైనికులతోనేనని తెలిపారు. దేశం కోసం పోరాడిన మురళీనాయక్ లాంటి సైనికులు దేశానికి నిజమైన నాయకులని చెప్పారు. చనిపోతే సైనికుడిగా దేశం కోసం పోరాడిన మురళీ నాయక్‌లాగా చనిపోవాలని అన్నారు. సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దని... సినిమా హీరోలంతా దేశాన్ని నడిపేవారు కాదని అన్నారు. వాళ్లంతా ఎంటర్‌టైన్ చేసేవాళ్లు మాత్రమేనని చెప్పారు. శాంతి వచనాలు ఇక పని చేయవని అన్నారు. పాకిస్థాన్ వాళ్లు తమ దేశంలోకి వచ్చి కొడితే ... వాళ్ల సరిహద్దు దాటి వారి ఇళ్లల్లోకి వచ్చి తాము కొడతామని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు.

**పాకిస్థాన్‌కు ధీటుగా జవాబు ఇచ్చాం: దగ్గుబాటి పురంధేశ్వరి**

భారతదేశానికి తమ ఐక్యమత్యాన్ని చాటేందుకు తిరంగా యాత్రకు ప్రజలు భారీగా తరలి వచ్చారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. 2014 సంవత్సరం నుంచి సమర్ధవంతమైన నాయకత్వం దేశానికి లభించిందని గుర్తుచేశారు. దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తే.. ఎదురుదాడి చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇటీవల మన వాళ్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్న ఘటనకు పాకిస్థాన్‌కు జవాబు ధీటుగా ఇచ్చామని దగ్గుబాటి పురంధేశ్వరి ఉద్ఘాటించారు.

**పాకిస్థాన్ తోకముడిచింది..**

'మన పౌరులపై పాకిస్థాన్ దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశాం. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం. ఈ యాత్రకు అందరూ స్వచ్ఛందంగా వచ్చారు. మన రాష్ట్రానికి చెందిన ముద్దుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో ధీటైన సమాధానం ఇచ్చారు. ఉగ్రవాదం .. చర్చలు సమాంతరంగా వెళ్లలేవు.. ఉగ్రవాదం .. వాణిజ్యం సమాంతరంగా వెళ్లకూడదని మోదీ స్పష్టంగా చెప్పారు. నీరు, రక్తం కూడా సమాంతరంగా పారలేవనే ధృడమైన అభిప్రాయాలను ప్రధాని మోదీ సందేశాన్ని పొరుగు దేశానికి ఇచ్చారు. పాకిస్థాన్ నేడు తోకముడిచి మన ప్రభుత్వానికి సింధూ జలాలను వదలాలని లేఖ రాసింది. మన దేశం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో సైనికులకు అండగా ఉంటూ మన ప్రజలంతా



సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో సైనికులకు, మోదీకి ప్రజలంతా అండగా ఉండాలి' అని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

# ఇప్పటి నుంచే పక్కా ప్లాన్..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అవగతమయినట్లుంది. కిందిస్థాయిలో క్యాడర్ కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, జనంలోకి వెళ్లడానికి జంకుతున్నారన్న అభిప్రాయానికి వచ్చి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఏడాది పాలన పూర్తయిన నాటి నుంచి ఇక జోరుగా హామీల అమలుకు కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో తన మనసులో మాట చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం వెళ్లినా ఈసారి కూడా పెద్ద సంఖ్యలో స్థానాలను కూటమి సాధించాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.ఈ ఏడాది జూన్ పన్నెండో తేదీ నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది పూర్తవుతుంది. ఆరోజున లక్షమందికిపైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి తేదీలతో త్వరలో క్యాలెండర్‌ను విడుదల చేయనున్నారు. ఏడాది పొడవునా ఏ ఏ హామీలు ఏ తేదీన అమలు చేయనున్నామో స్పష్టంగా ప్రజల ముందు ఉంచి వారికి ఖచ్చితమైన సమాచారం అందచేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ఆరు నూరైనా ఆరోజు ఆ హామీని అమలు చేసేలా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయనున్నారు. అందుకు అవసరమైన నిధులను కూడా రెడీ చేసుకునేందుకు అధికారులకు కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు.మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే ఏ నెల



నుంచి అమలు చేస్తారరన్నదానిపై ఇంకా స్పష్టత లేకున్నా త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టాలని రెడీ అయిపోయినట్లే కనిపిస్తుంది. దీపం పథకం ఇచ్చే మూడు సిలిండర్లకు సంబంధించి ముందుగానే నగదును లబ్దిదారుల ఖాతాలోనే విడుదల చేయాలని నిర్ణయించారు. సిలిండర్ బుక్ చేసుకున్నారా? లేదా? అన్నది సంబంధం లేకుండా ముందుగానే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. చాలా మందికి డబ్బులు పడటం లేదన్న ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల మహిళల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేలా ఇటు ఉచిత బస్సు పథకం, అటు దీపం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంతో పాటు ఓటు బ్యాంకు కూడా పటిష్టపర్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పాక్ - భారత్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావడంతో మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లే అవకాశముందని కూడా చంద్రబాబు అనుమానిస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లేదా 2028 లో వచ్చినా ప్రజల్లో అసంతృప్తి లేకుండా అన్ని రకాలుగా గ్రౌండ్ ను చంద్రబాబు ప్రిపేర్ చేస్తున్నారు. ఈ సారి కూటమితోనే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకు తగినట్లుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటునట్లే కనపడుతుంది. ఇలా చంద్రబాబు జగన్ పాదయాత్ర చేసినా తన పథకాలతో జనాన్ని తన వైపునకు తిప్పుకునేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించి ఈ మేరకు ముందుకు వెళుతున్నారు.

## మద్యం కుంభకోణం కేసులో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్

**విజయవాడ:** వైకాపా హయాం నాటి మద్యం కుంభకోణం కేసులో ఒకేసారి రెండు పెద్ద వికెట్లు పడ్డాయి. సుదీర్ఘ విచారణ తర్వాత నాటి సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. 3 రోజుల పాటు ప్రశ్నించిన సిట్ బృందం మద్యం కేసులో వీరి పాత్రపై స్పష్టత తీసుకున్న తర్వాత ఇద్దరినీ అరెస్టు చేసినట్టు గురువారం సాయంత్రం ప్రకటించింది. ఇవాళ ఉదయం నుంచి 9గంటల పాటు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ విచారించింది. వీరిద్దరూ ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు 3 రోజులుగా విచారించారు. వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఏ 33 నిందితుడుగా ఉన్న గోవిందప్ప మంగళవారం అరెస్టయిన విషయం తెలిసిందే.

**సుప్రీం కోర్టులో చుక్కెదురు..**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా అన్ని సాక్ష్యాలు ఉన్నాయని తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని పేర్కొంది. వీరికి గతంలో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ తీర్పును ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం విచారణ జరిపింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పింది. రెగ్యులర్ బెయిల్‌కు అప్లై చేస్తే నిబంధనలు, మెరిట్స్ ప్రకారం హైకోర్టు, ట్రయల్ కోర్టులు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

## విశాఖలో నిర్వహించే యోగా డే రికార్డు సృష్టించాలి

-**మొదటిపేజీ తరువాయి**

థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. దీని కోసం ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి. ఈ నెల రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలి. దీని కోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలి. నెలరోజుల పాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ప్రజలకు యోగా పై శిక్షణ ఇవ్వాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి. యోగా అనేది ప్రాథమిక బాధ్యత అనేలా ప్రతిఒక్కరూ భావించాలి. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి. రాష్ట్రంలో ప్రతి చోటా యోగాపై నెలరోజుల పాటు విస్తత చర్చ జరగాలి. మనం నిర్వహించే యోగా డే విస్తత ప్రాచుర్యం కల్పించడానికి ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవాలి. ఎపిలో జరిగే యోగా డే గత 10 ఏళ్ల కార్యక్రమాలను తిరగరాసేలా ఉండాలి" అని సిఎం చంద్రబాబు సూచించారు. ఆర్‌కె బీచ్‌లో ప్రధాని కార్యక్రమం, ప్రజల పాల్గొనే ప్రాంతాలు, నిర్వహణపై అధికారులు ప్రజెటేషన్ ఇచ్చారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ రోడ్ వరకు సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. యోగా నిర్వహించేందుకు 68 ప్రాంతాలు గుర్తించారు. ఆర్కే బీచ్, రుషికొండ, స్కూల్, క్రికెట్, పోలీస్, స్పోరట్స్, నావీ ప్రాంగణాలతో పాటు పలు ఖాళీ ప్రదేశాలను యోగా నిర్వహణకు గుర్తించారు. ఈ 68 లోకేషన్ల ద్వారా 2,58,948 మంది యోగా సాధనకు అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రకటించి 10 ఏళ్లు పూర్తియిన సందర్భంగా, ప్రధాని పాల్గొనే విశాఖ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా 5 లక్షల మంది భాగస్వాములు అయ్యేలా ఆర్కె బీచ్ నుంచి శ్రీకాకుళం వరకు బీచ్ పొడవునా అన్ని అనుకూల ప్రాంతాల్లో ప్రజలను ఆహ్వానించి యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చొరవతో జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా డేగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. యోగా డే రోజుల ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా సాధన ఉంటుంది. 2015లో తొలిసారి అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు 36 వేల మందితో ఒకే వేదికపై నిర్వహించిన కార్యక్రమం గిన్నిస్ రికార్డుకు ఎక్కింది. తొలి ఏడాది 84 దేశాల్లో యోగాను నిర్వహించారు. ప్రపంచంలోని 170కి పైగా దేశాలు యోగా డే ను ప్రస్తుతం నిర్వహిస్తున్నాయి. 2023లో సూరత్‌లో 1,53,000 మందితో ఒకే చోట అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపి మరోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లకు ఎక్కింది. సూరత్ తరహా మోడల్‌లో విశాఖలోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించి ఈసారి ఆ రికార్డును తిరగరాయాలని సీఎం సూచించారు.ဝ

## భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలు ప్రదర్శించాయి



అమరావతి: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## సంపాదకీయం

# వర్శిటీలనూ వదలని ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనాపరమైన అంశాలపై దృష్టి పెట్టడం కన్నా తన మాట వినని వారిని ఎలా లొంగదీసుకోవాలనే దానిపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నట్టు కనిపిస్తోంది. ట్రేడ్ వార్ పేరుతో కెనడా, చైనా వంటి దేశాలను లొంగదీసుకోవడానికి ప్రయత్నించిన ట్రంప్ చివరికి తన మాట వినని విద్యాసంస్థలను కూడా వదలి పెట్టడంలేదు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూనివర్శిటీల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ఆయన ప్రకటించిన యుద్ధమే దీనికి ఉదాహరణ. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగే నియామక పద్ధతుల ప్రవేశ విధానల్లో మార్పులు చేయాలని, ఫేస్‌మాస్క్‌లను నిషేధించాలని ట్రంప్ సర్కార్ గతంలో నిబంధనలు జారీ చేసింది. దీనిపై స్పందించిన హార్వర్డ్ వర్శిటీ ప్రెసిడెంట్ అలాన్ గార్బర్ ఆ డిమాండ్లను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఏ ప్రభుత్వమైనా విశ్వవిద్యాలయాల్లో ఏమి బోధించాలి, ఎవరిని చేర్చుకోవాలి, నియమించుకోవాలి లేదా ఏరంగాలను ఎంచుకోవాలో నిర్దేశించకూడదని స్పష్టం చేశారు. హార్వర్డ్ ధిక్కారాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రంప్ సర్కార్ విశ్వవిద్యాలయానికి అందించే 2.2 బిలియన్ డాలర్ల గ్రాంట్లను గత వారం స్తంభింపజేసింది. అంతేకాకుండా వర్శిటీకి సంబంధించిన 60 మిలియన్ డాలర్ల ఫెడరల్ కాంట్రాక్ట్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా వైద్య పరిశోధనల కోసం వర్శిటీకి ఇచ్చే ఫెడరల్ గ్రాంట్లు, కాంట్రాక్టులను మరో బిలియన్ డాలర్ల మేర తగ్గించాలని కూడా ట్రంప్ యంత్రాంగం యోచిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనితో హార్వర్డ్ వర్శిటీ అనూహ్యంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. నిధులను నిలిపివేయడం ద్వారా సంస్థ విద్యాపరమైన నిర్ణయాలపై నియంత్రణ సాధించడానికి ట్రంప్ సర్కార్ యత్నిస్తోందని మసాచుసెట్స్‌లోని ఫెడరల్ కోర్టులో దావా వేసింది. అంతేకాకుండా ఇతర విశ్వవిద్యాలయాలను కూడా లక్ష్యంగా చేసుకొంటోందని కేసులో ప్రస్తావించింది. వాస్తవానికి ట్రంప్ సర్కార్ దేశంలోని పలు విశ్వవిద్యాలయాలపైనా ఏదో ఒక కారణంపై చర్యలు తీసుకుంటూనే ఉంది. పౌర హక్కులను ఉల్లంఘించారన్న కారణంపై ఇప్పటికే కొలంబియా, పెన్సిల్వేనియా సహా కార్నెల్, నార్త్ వెస్టన్ విశ్వవిద్యాలయాలకు అందించే నిధులను నిలిపివేసింది. నిబంధనలను అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామంటూ మరో 60 విశ్వవిద్యాలయాలకు గత నెల విద్యా శాఖ లేఖలు రాసింది కూడా. తాజాగా జాతి వివక్ష ఘటనలు జరుగుతున్నాయన్న కారణంపై హార్వర్డ్‌కు ఇచ్చే గ్రాంట్లులో మరో 450 మిలియన్ డాలర్లు కోత విధిస్తున్నట్లు కూడా ట్రంప్ సర్కార్ ప్రకటించింది. ఇంతకీ హార్వర్డ్ వర్శిటీపై ట్రంప్‌కు ఎందుకింత ఆగ్రహం? 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి నేపథ్యం ఇందుకు కారణమని చెప్పాలి. ఈ దాడి తర్వాత ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడులు తీవ్రం చేయడం గాజా ప్రాంతంలో వందలాది మంది పాలస్తీనియన్లు మృతి చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల్లో ఇజ్రాయెల్ వ్యతిరేక ఆందోళనలు చెలరేగాయి. హార్వర్డ విశ్వవిద్యాలయంలోని సంస్థ ప్రధాన పోషకుడు జాన్ హార్వర్డ్ విగ్రహంపై కొందరు పాలస్తీనా అనుకూల విద్యార్థులు పాలస్తీనా జెండా ఎగరేశారు. వాస్తవానికి ఆ విగ్రహంపై అమెరికా జెండా ఉంటుంది.లేదంటే విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు వారి దేశ జెండాలను ఉంచుతారు. ఇదంతా జో బైడెన్ హయాంలో జరిగినప్పటికీ అ తర్వాత అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్ మాత్రం ఈ ఘటనలను మర్చిపోలేదు. స్వతంత్ర వ్యవస్థలుగా వ్యవహరిస్తున్న యూనివర్శిటీలను కట్టడిచేయాలని తీర్మానించుకొన్నారు. అమెరికాలోని విశ్వ విద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయాలంటూ ట్రంప్ సర్కార్ పట్టుబడుతోంది. అయితే ఇందులో యూనివర్శిటీలు మాత్రం ససేమిరా అంటున్నాయి. న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సర్కార్ ప్రకటించిన యుద్ధం ప్రపంచ ప్రఖ్యాత వర్శిటీల్లో ఒకటైన దానిలో చదువుతున్న వేలాది మంది విద్యార్థులు, వందలాది మంది అధ్యాపకులపై ప్రభావం చూపించనుంది. 1636 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయంలో సుమారు 6,800 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 14 వేల మంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు అంటే దాదాపు 20 వేల మంది ప్రపంచం నలుమూలల నుంచి వచ్చి విద్యనభ్యసిస్తుంటారు. ఇన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ విద్యా సంస్థకు ఘనమైన చరిత్ర ఉంది. వర్శిటీ పూర్వ విద్యార్థుల్లో 8 మంది అమెరికా అధ్యక్షులు, 30 మందికిపైగా విదేశీ దేశాధినేతలు, నోబెల్ లాంటి అంతర్జాతీయ అవార్డులు అందుకున్న పలువురు ఉన్నారు. అంతేకాకుండా వివిధ రంగాల్లో నిష్ణాతులైన అనేక మంది ఈ వర్శిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రసంగాలు చేశారు. ఈ విధంగా అన్ని దేశాలకు చెందినవారికి ఈ వర్శిటీతో అనుబంధం ఉంది. ఇన్ని వందల సంవత్సరాలు ఓ వెలుగు వెలిగిన విశ్వవిద్యాలయం ఇప్పటి ట్రంప్ సర్కార్ నిర్ణయంలో వివాదాల్లో చిక్కుకోవడం విచారకరం. ఇది విద్యా రంగానికి చెందిన నిపుణులందరికీ బాధాకరమే. విద్యా సంస్థలకు రాజకీయాల మురికి అంటడం ఎంతమాత్రం మంచిదికాదు. న్యాయస్థానాల జోక్యంతోనైనా ట్రంప్ కళ్లు తెరుస్తారేమో చూడాలి.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల్లో అన్యాయం



తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం అభినందించ దగ్గ విషయం. గత దశాబ్ది తెలంగాణలో విద్యావ్యవస్థ అభివృద్ధికి అనేక పరిమి తులు ఏర్పడ్డాయి. ప్రాథ మిక విద్య మొదలు ఉన్నత విద్యవరకు గత ప్రభుత్వం సరైన దృష్టి సారించలేదన్న విషయాన్ని గత ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణ సమాజం అర్థం చేయించింది. ఏ సమాజంలో నైనా విద్య మొదటి ప్రాధాన్యత అవ్వాలి. కానీ, మన రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. కర్ణుని చావుకి సవాలక్ష కారణాలంటూ దీనికి అనేక కారణాలు న్నాయి.కానీ, వర్తమాన సమాజం ఈ పరిస్థితి మారాలని కోరుకుం టున్నది. ప్రపంచీకరణ ప్రభావం, పెట్టుబడి ప్రవాహం వల్ల విద్య ప్రాథమిక హక్కుగా, నైతిక బాధ్యతగా గుర్తించ బడటం లేదు. కేవలం ఒక పారిశ్రామిక రంగంగా తయారైంది. తెలంగాణ రాజధానిగా, మిని ఇండియాగా పిలవబడుతున్న హైదరాబాద్‌లో ఉన్నత విద్య ముఖ్యంగా ప్రయివేటు రంగం చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యపై దృష్టిని కేంద్రీకరించడం లేదు. గత మూడు దశాబ్దాలుగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక కారణాల వల్ల దేశవ్యాప్తంగా ఒక అసమ సమాజం ఏర్పడింది. దీనివల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు నాణ్యమైన విద్య దూరమైంది, ఈ పరిస్థితి మారాలి. రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని పన్నెండు విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విధి, విధానాలను 4ఏప్రిల్ 2025 జీవో నెంబర్21 ద్వారా ఖరారు చేసింది. ఇది నియ మించిన ఉన్నతస్థాయి కమిటీ ఈ సిఫారసులను చేసినట్లు, వాటిని ఆమోదించినట్లు ప్రకటిం చింది. నిజానికి ఈ విశ్వవిద్యాలయాల్లో గత ఇరవైయేండ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ అధ్యాపకుల స్థానాన్ని నిర్ధారించకుండా రిక్రూట్‌మెంట్ ప్రస్తావన తీసుకురావడం ద్వారా గత నెలరోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తమ వుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక జీవో 21ని క్షుణ్ణంగా పరిశీలిస్తే గనుక గతంలో ఉన్న నిబంధనల స్థానంలో మూడు దశల స్క్రూటినీ విధానాన్ని అనుసరిస్తూ విశ్వవిద్యాల యాలు ఖాళీలను భర్తీ చేయాలని ప్రతిపాదించింది. ఈ విధా నాలను ప్రతీ విశ్వవిద్యాలయం తమ పాలకమండలిలో ప్రవేశపెట్టి, ఆమోదించుకోవాల్సి ఉంటు ందని ఉన్నత విద్యామండలి సూచించింది. జీవో నెం. 21 అనుబంధం 1లో ఎ,బి,సి అనే విభజనల్లో స్క్రూటినీ విధా నాలను సూచించింది. ఈ మూడు దశల్లో అభ్యర్థి విషయ పరి జ్ఞానం, సబ్జెక్ట్ ప్రెజెంటేషన్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్, వ్యక్తిత్వాల ఆధా రంగా మార్కులు కేటాయిస్తుంది. ఇది మా ర్కుల విభజన, స్క్రూటినీ విధా నం. ఇది సహజ న్యాయానికి, యూజీసి నిబంధనలకు పూర్తి విరుద్ధం ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన స్క్రూటినింగ్ విధా నాలను లోతుగా గమనిస్తే అనేక లోటు పాట్లు ఉన్నాయనే విషయం అర్థమవు తున్నది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి సంబం ధించి ఇప్పటివరకు రెండు దశల స్క్రూటినీ పద్ధతినే పాటిస్తున్నారు. మొదటి దశలో ఎపిఐ స్కోర్ వంద మార్కులు, ఇంటర్వ్యూ, ప్రజం టేషన్‌కి యాభై మార్కులను కేటాయి స్తారు. ఈ పద్ధతినే చాలా వరకు కేంద్రీయ విశ్వ విద్యాల యాలు అనుసరిస్తున్నాయి. కానీ, తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రతిపాదిత కమిటీ రూపాం దించిన ఈ జీవోలో ఈ పద్ధతిని మార్చారు. స్క్రూటినింగ్ విధానాన్ని మూడు దశలకు పెంచి, ఎ- 50, బి – 30, సి – 20 అని మార్కులకు పరిమితం చేస్తూ, మిగతా వాటితో కలపకుండా వాటిని కట్టడి చేశారు. ఇది అనాలోచిత నిర్ణయం. ఇక ప్రతిపాదిత 'ఎ' దశలో పీహెచ్‌డీకి పది మార్కులు మాత్రమే కేటాయించారు. నిజానికి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు అసిస్టెంట్ ప్రొఫె సర్ల నియామకాల్లో 25 నుండి 30 మార్కులను కేటాయిస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే అత్యున్నత డిగ్రీగా పేరు ఉన్న పీహెచ్‌డీ కన్నా, పీజీకి మార్కులు అధికంగా కేటాయించారు. ఇదెక్కడి విధానమో జీవో రూపకర్తలకే తెలియాలి.అలాగే బోధనాను భవానికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా పది మార్కులిస్తున్నారు. అలాగేపోస్ట్ డాక్టోరల్, రీసెర్చ్ అసోసియేట్ షిప్‌లకి సంబంధించి ఐదు మార్కులు వేస్తున్నారు.ఇందులో అభ్యర్థి ముప్ఫై మార్కుల్లో సాధిం చిన మార్కుల ఆధారంగానే ప్రతి పాదిత సి దశలోకి 1:5 పద్ధతిలో ఎంపిక చేస్తామని ప్రకటించారు. దీనివల్ల నూత నంగా పీహెచ్‌డీ పూర్తి చేసుకున్న అభ్యర్థులు బోధన, పరిశోధా నుభవం విష యంలో తీవ్రంగా నష్ట పోతున్నారు. స్క్రూటినీ అనేది అభ్యర్థి మెరిట్ ఆధారంగా జర గాలి కానీ, ఇందులో అనుభవం పేరుతో స్క్రూటినీ జరుగుతుంది. ఇది సహజ న్యాయ సూత్రానికి వ్యతిరేకం. అలాగే ఎటువంటి వివక్షత చూపకుండా సమాన అవకాశాలు కల్పించే భారత రాజ్యాంగం ఆర్టికల్ 16కి ఈజీవో పూర్తి విరుద్ధం. ముప్ఫై మార్కుల్లో నూత నంగా పీహెచ్‌డీ పూర్తి చేసు కున్న అభ్యర్థి సహజంగానే పదిహేను మార్కులు కోల్పో తాడు. సగం మార్కులు కోల్పోయిన తర్వాత మిగతా పదిహేను మార్కులకు పోటీ పడి తర్వాతి దశలోకి ఎలా వెళ్లగలరు? ఇంత స్పష్టంగా సమస్య అర్థమవు తుంది. అభ్యర్థి మెరిట్‌ను ప్రతి పాదిత స్థానానికి సూచించిన అర్హతల్లో చూడాలి కానీ, అనుభవం ఏనాటికీ మెరిట్ కాజాలదు. ఈ అభ్యంతరం పట్ల ఈ జీవో రూపకర్తలు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవ సరం ఉంది. అయినా విశ్వ విద్యాలయ స్థాయి అధ్యాపక స్థితికి మొదటి అడుగు (డోర్‌స్టెప్) అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థానా నికి ఎక్స్‌పీరియన్స్‌ని ప్రధానం చేసి, ఈ మార్కుల తోనే స్క్రూటినీ చేస్తామని చెప్పడం అప్రజాస్వామికం.

'బి' దశలోకి వచ్చిన అభ్యర్థి మెరిట్‌ని పరిగణలోకి తీసుకోకుండా "బోధనానుభవం, పరిశోధానుభవం" పేరుతో మార్కులను కేటా యించి, ఇంటర్వ్యూ దశలోకి పంపుతున్నారు. దీనివల్ల బోధన, పరిశోధనలపై మక్కువతో ఉన్న నూతన అభ్యర్థులకు ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన విధి, విధానాలే అడ్డంకిగా మారు తున్నాయి. వీరు అసిస్టెంట్ ప్రొఫెసర్‌షిప్‌కి అనర్హులని నూటికి నూరు శాతం ప్రకటిస్తు న్నాయి. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల బోధనానుభవాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదు. విచిత్రమేమిటంటే యూని వర్సిటీ పరిధిలోని ప్రయివేటు కళాశాలల్లో పని చేస్తున్న వారికి సర్వీసును అంగీకరిస్తూ, మాతృ విశ్వవిద్యాలయాల్లో బోధన చేస్తున్నవారికి సర్వీసును పరిగణలోకి తీసుకోకపోవడం. వర్సిటీ పరీక్ష పెట్టి, ఇంటర్వ్యూ చేసి పార్ట్ టైమ్ బోధకులను ఎంపిక చేసింది. యూని వర్సిటీలు అధ్యాపకులను ఎంపిక చేసిన ఈ విధానం మంచిది కాదా? తనని తానే దోషి అని పిలుచు కుంటుందా? అనే విషయాలను తేల్చాల్సిన అవసరం ఉంది. అలాగే ఈ జీవోలో ప్రస్తావిం చిన 'ఎ' దశ స్క్రూటినీ విధానం ఆబ్జెక్టివిటీకి దగ్గరగా ఉంది. కానీ, బి, సి దశల్లో కేటాయించిన మార్కుల విషయంలో సబ్జెక్టివిటీ చోటుచేసుకునే అవకాశం ఎక్కువగా ఉంది. ఉన్నత విద్యా సంస్థల్లో బాధ్యతాయుతమైన అసిస్టెంట్ ప్రొఫె సర్ల నియామకం పారదర్శకంగా, న్యాయంగా జరగాలంటే ఈ జీవోలోని అంశాలను మరింత పారదర్శకంగా తయారు చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే సమాజం కోరుకుం టున్న బాధ్యతాయుతమైన, సుశిక్షిత, ప్రతిభా వంతమైన అభ్యర్థులు బోధకులుగా మారే అవ కాశం ఉంటుంది. కనుక ఇలాంటి అప్రజాస్వామిక, సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా ఉన్న మూడు దశల స్క్రీనింగ్ విధానాన్ని, ఇతర అభ్యంతరాల ను పరిగణలోకి తీసుకుని, మెరిట్ ఆధారంగా స్క్రూటినీ విధానాలను రూపొందిం చాలి. జీవో నెంబర్ 21ని వెనక్కి తీసుకోవాలి. తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రాతిపదికను తయారు చేయాలి.

# నిశ్శబ్ద హంతకి పట్ల అవగాహన అవసరం

రక్తపోటు... ఇది ఒక మౌన వ్యాధి. లక్షణాల్లేకుండానే శరీరాన్ని లోపలివేపు నశింపజేసే "నిశ్శబ్ద హంతకి" అని దీనిని వైద్య నిపుణులు అభివర్ణిస్తారు. దీని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా... మన దేశంలోనూ అత్యంత తీవ్రమైన ఆరోగ్య సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజలలో రక్తపోటు పట్ల అవగాహన కల్పించడం, ముందస్తుగా గుర్తించి, నివారించడమే దీని ముఖ్య ఉద్దేశం. రక్తపోటు అనే పదం మన శరీరంలోని అత్యవసర ప్రక్రియకు చెందినది. మన హృదయం ప్రతి ముట్టెడు రక్తాన్ని శరీరంలోని ఇతర అవయవాలకు పంపిస్తుంది. ఈ పంపకంలో, రక్తం రక్తనాళాల్లోకి ప్రెషర్‌తో ప్రవహిస్తుంది. దీని ద్వారానే శరీరం జీవశక్తిని పొందుతుంది. ఈ ప్రెషర్, లేదా ఒత్తిడినే రక్తపోటు అంటారు. ఇది రెండు రకాలుగా కొలుస్తారు. గుండె శ్వాసించే సమయంలో వచ్చేది సిస్టాలిక్ ప్రెషర్, విశ్రాంతి సమయంలో డయాస్టాలిక్ ప్రెషర్. సాధారణంగా 120/80 ఎఎ ఎస్త్ర వరకు ఉండే రక్తపోటు ఆరోగ్యంగా పరిగణించ బడుతుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (×జవీ=) నిర్వహించిన అధ్యయనాల ప్రకారం, దేశంలో సుమారు 31 కోట్ల మంది ప్రజలు – అంటే దాదాపు నాలుగింట ఒక వంతు జనాభా – రక్తపోటుతో బాధ పడుతున్నారు. పురుషులలో ఇది సగటున 24 శాతంగా ఉండగా, మహిళలలో 21 శాతంగా నమోదు అయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లోకంటే పట్టణాల్లో రక్తపోటు వ్యాప్తి మరింత అధికంగా ఉంది. ఇది జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, మరియు శారీరక చురుకుదనాన్ని కోల్పోవడం వంటి అంశాలకు నిదర్శనం. మహారాష్ట్ర రాష్ట్రంలో పరిస్థితి మరింత శోచనీయంగా ఉంది. ఇండియా హైపర్టెన్షన్ కంట్రోల్ ఇనిషియేటివ్ ప్రకారం, రాష్ట్రంలో సుమారు 27 లక్షల మంది నమోదైన రక్తపోటు రోగులున్నారు. ముంబై వంటి మహా నగరాల్లో ఈ వ్యాధి వ్యాప్తి 35 శాతం దాటినట్లు గణాంకాలు చెబుతున్నాయి. కేవలం వృద్ధుల్లోనే కాక, యువతలోను, కొద్దిపాటి మానసిక ఒత్తిడికే విలవిలలాడే ఉద్యోగ జీవనశైలిలో ఉన్నవారి లోనూ హైపర్టెన్షన్ పెరుగుతోంది. రక్తపోటుకు ముఖ్య కారణాలు అనేకం – అధిక బరువు, అధిక ఉప్పు వాడకం, ధూమపానం, మద్యం, ఆందోళన, కుటుంబ వారసత్వం, వ్యాయామాభావం మొదలైనవి. చాలా సందర్భాల్లో ఇది లక్షణాల్లేకుండా వస్తుంది. కానీ దీర్ఘకాలంగా అది గుండెపోటు, స్ట్రోక్, కిడ్నీ సమస్యలు, కనురెప్పల నష్టం వంటి తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందుకే దీన్ని "నిశ్శబ్ద హంతకి" అంటారు. ఈ పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరం. ప్రతి ఒక్కరూ తమ రక్తపోటును క్రమం తప్పకుండా కొలవడం మొదలు పెట్టాలి. ఆహార నియమాలు పాటించాలి – తక్కువ ఉప్పు, ఎక్కువ పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ చేయడం, మద్యం, ధూమపానం మానేయడం, యోగా, ధ్యానం వంటి పద్ధతుల తో ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ఎంతో ఉపకరిస్తుంది. మునుపు నుంచి రక్తపోటుతో బాధపడేవారు వైద్యుల సలహా మేరకు మందులు నిర్లక్ష్యం చేయకుండా వాడాలి. 2025లో ప్రపంచ రక్తపోటు దినోత్సవం థీమ్ ు వీఘుంబతీవ ్శీబతీ దీశ్రీశీసు ాతీవంంబతీవ ాూఎఎబతీఖ్వశ్రీఎ, జశీత్‌తీశీశ్రీ ×, ాఱజవ ాశీఅస్త్రవతీ అంటే "మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, అదుపులో పెట్టుకోండి, ఆయుష్షు పెంచుకోండి". ఈ సందేశం మన ఆరోగ్యంపై మేల్కొలుపుగా నిలవాలి. మన ఆరోగ్యాన్ని మనమే పట్టించుకోవాలన్న సంకల్పానికి ఇది ఒక గొప్ప అవకాశం.

## టీకా సృష్టికర్త ఎడ్వర్ట్ జెన్నర్

వివిధ వ్యాధులు సోకకుండా కాపాడు కోవడానికి, రోగ నివారణ కోసం వ్యాక్సిన్లు తీసుకోవడం సర్వ సాధారణ మై పోయింది. కుక్కకాటు, క్షయ, కలరా, కామెర్లు, మలేరియా, కేన్సర్ల వంటి వ్యాధులకు పూర్వం సరైన మందులు లేవు. ప్రధానంగా మానవాళి మనుగడకు పెను సవాలుగా నిలిచిన మశూచి వ్యాధి ప్రపంచ మంతా భయంకరంగా వ్యాపించి ఉండేది. ఇంగ్లండ్‌కు చెందిన ఎడ్వర్డ్ జెన్నర్ మహనీయుడు స్మాల్‌ఫాక్స్ వ్యాధి సోకకుండా ఉండటానికి వ్యాధి నిరోధక 'వాక్సినేషన్' మందు కనిపెట్టి మానవాళికి ఎంతో మేలు చేశాడు. వ్యాక్సిన్ అనే పదం 'వాకా' నుంచి వచ్చింది. వాకా అంటే ఆవు అని అర్థం. స్మాల్‌పాక్స్ (మశూచి) క్రీ.పూ 3వ శతాబ్దం నుంచి మానవ చరిత్రలో ఈ వ్యాధి ప్రస్తావన కనిపిస్తుంది. 18వ శతాబ్ది నాటికి కాలనైజేషన్ కారణంగా ప్రపంచమంతా విస్తరించింది. దీనివల్ల కలిగే మరణాలు భారీగా ఉండేవి. మశూచి అంటువ్యాధి. అయితే, దీనికి వ్యాక్సిన్ కనిపెట్టింది మాత్రం 1796వ సంవత్సరంలోనే బ్రిటన్ కు చెందిన డాక్టర్ ఎడ్వర్డ్ జెన్నర్ మశూచికి వ్యాక్సిన్ కనిపెట్టారు. ఒక వ్యాధికి అడ్డుకట్ట వేయడానికి తయారు చేసిన తొలి వ్యాక్సిన్ ఇదే. దీని వల్లే మశూచి మరణాల సంఖ్య గణనీయంగా తగ్గాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాక్సిన్ అందుబాటు లోకి రావడంతో 1980 నాటికి మశూచి అంతమైనట్లు అప్పటి వరల్డ్ హెల్త్ అసెంబ్లీ ప్రకటించింది. జెన్నర్ ఒక ఆంగ్ల వైద్యుడు, మశూచి వ్యాక్సినేషన్ మార్గదర్శకుడు, రోగనిరోధక శాస్త్ర పితామహుడు. ఎడ్వర్డ్ జెన్నర్ 1749 మే 17న గ్లొసెస్టర్‌షైర్ లోని బర్కిలీలో జన్మించాడు. 14 సంవత్సరాల వయస్సులో, స్థానిక సర్జన్ వద్ద, తరువాత లండన్‌లో శిక్షణ పొందాడు. 1772లో, అతను బర్కిలీకి తిరిగి వచ్చాడు. అతని కెరీర్‌లో ఎక్కువ భాగం తన స్థానిక పట్టణంలో వైద్యుడిగా గడిపాడు.1796లో, అతను ఎనిమిదేళ్ల జేమ్స్ ఫిప్స్‌పై ఇప్పుడు ప్రసిద్ధి చెందిన ప్రయోగాన్ని చేశాడు. జెన్నర్ కౌపాక్స్ స్ఫోటము నుండి తీసిన చీమును బాలుడి చేతిపై ఒక కోతలోకి చొప్పిం చాడు. తన ప్రయోగాన్ని వివరిస్తూ 1797లో రాయల్ సొసైటీకి ఒక పత్రాన్ని సమర్పిం చాడు, జెన్నర్ తన స్వంత 11నెలల కొడుకుతో సహా ఇతర పిల్లలపై ప్రయోగాలు చేశాడు. 1798లో, ఫలితాలు చివరకు ప్రచురించ బడ్డాయి. మశూచి 16, 17 శతాబ్దంలో కొన్ని లక్షల మంది చావుకు కారణం అయిన వ్యాధి. ఎడ్వర్డ్ జెన్నర్ డాక్టర్ అయ్యాక గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేయడం ప్రారంభించాడు. మశూచి బాగా ప్రబలుతున్న కాలంలో డైరీ ఫారం లో పనిచేస్తూ కౌ ఫాక్స్ వ్యాధి వచ్చిన రైతులకు మశూచి సోకడంలేదని ఆయన గమనించాడు.

# పాఠశాల లో తీసుకొస్తున్న సంస్కారణలు వెనక్కి తీసుకోవాలి

**– ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను పరిరక్షించాలి**

**– ప్రపంచ బ్యాంకు ఒప్పందాలు ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ఉరి వేయవద్దు**



**మే 16,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో తీసుకొస్తున్న సంస్కారణల వల్ల ప్రభుత్వ విద్యా నిర్వీర్యం అయ్యే ప్రమాదం నెలకొంటుంది అని తక్షణమే ఆ సంస్కారణలను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు అక్బర్, రవి లు డిమాండ్ చేశారు. శుక్రవారం యశోద నగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయం లో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం 117 జీవో ద్వారా 6 రకాల పాఠశాలలను తీసుకొచ్చి వేలాది ప్రాథమిక పాఠశాలలను మూసి వేసి లక్షలాది బడుగు బలహీన వర్గాల విద్యార్థులను బడికి దూరం చేసిన దుర్మార్గపు విధానాల స్థానంలో 117 రద్దు అని కూటమి ప్రభుత్వం చెబుతూనే 9 రకాల పాఠశాల తీసుకొచ్చి క్లస్టర్ పేరుతో వేలాది ఉపాధ్యాయ పోస్టులను, పాఠశాల లను కుదించే కుట్ర చేస్తుంది అని వారు అన్నారు. సాల్ట్ ఒప్పందం ద్వారా పాఠశాల వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తూ బడికి దూరం చేసే ఆలోచనలు మానుకోవాలని వారు తెలిపారు. పి 4 ద్వారా పేదలకు సంపన్నులను చేస్తామని రోజువారీగా ప్రచారం చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం నేడు అదే పేదల పిల్లలు చదువుతున్న పాఠశాల లను మూసి వేసి బడికి దూరం చేయడం తో ఏ విధంగా విద్యా లేకుండా బంగారు కుటుంబాలు అభివృద్ధి చెందుతారని వారు ప్రశ్నించారు. ఈ సంస్కారణ లు వల్ల ఇప్పటికే తిరుపతి జిల్లా లో 800 దాక ప్రాథమిక పాఠశాల లు మునివేసే పక్రియ మొదలైంది అని ఇప్పటికే బీ యన్ కండ్రిక, సూళ్లూరుపేట, పుత్తూరు లో తల్లితండ్రులు, స్థానికులు అందరూ ఐక్యంగా పోరాడి మా బడి మాకు కావాలి అని పోరాడి అక్కడే పాఠశాల కొనసాగేలా కృషి జరిగింది అని అదే స్ఫూర్తితో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లో ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కోసం పెద్ద ఏతున్న తల్లితండ్రులతో, స్థానిలకులను కలుపుకొని పోరాటాలకు సిద్ధం అవుతామని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించి పేద విద్యార్థులను బడికి దగ్గర చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ పాల్గొన్నారు.

# గ్రామాల నుండి పంచాయతీలకు ఆదాయ వనరులు పెంచవచ్చు





**బాపట్ల మే 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వర్మీ కంపోస్టు అమ్మకం ద్వారా ఆదాయం పెంచాలి బాపట్ల డివిల్పిఓ కుమార్ స్వామి తెలిపారు గ్రామాలలోని ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్తని వేరుగా సేకరించి దానిని వర్మీ కంపోస్టు గా తయారుచేసి, విక్రయించటం ద్వారా పంచాయితీకి ఆదాయ వనరులు పెంచవచ్చని బాపట్ల డివిజనల్ పంచాయతీ అధికారి చెప్పారు ఈస్ట్ బాపట్ల పంచాయతీలోని నందిరాజు తోటలో గల ఎస్ డబ్ల్యు పి సి షెడ్ ని శుక్రవారం డివిల్పిఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో రోడ్ల పైన, బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం లేకుండా చూడాలని కుమార్ స్వామి చెప్పారు గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మంచి వాతావరణం అందించవచ్చని పేర్కొన్నారు అనంతరం పంచాయితీ సిబ్బందికి గ్రామాల పరిశుభ్రతల గురించి కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు , షెడ్ మిత్రా కందుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# తుడా అభివృద్ధి వైపు అడుగులు పడ్డాయి

**డాలర్స్ అధినేత దివాకర్ రెడ్డికి తుడా చైర్మన్ పదవి ఇవ్వడం సరైన నిర్ణయం**

**టిటిడి పాలక మండల సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి.**



**తిరుపతి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరంతర కృషిచేసిన డాలర్స్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డికి తుడా చైర్మన్ పదవిని పార్టీ అధిష్టానం ఇవ్వడం సరైన నిర్ణయం అని టిటిడి పాలక మండలి సభ్యులు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి కొనియాడారు. తుడా చైర్మన్ గా ఎన్నికైన అనంతరం దివాకర్ రెడ్డి శుక్రవారం భాను ప్రకాష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 21వ తేదీ తుడా చైర్మన్ గా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా భాను ప్రకాష్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో తుడా చైర్మన్ గా పనిచేసిన వారి కన్నా, వినూత్నంగా ఆలోచించి తుడాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మాణ రంగంలోని బిల్డర్స్ కు అనుమతులు సులభతరం చేయాలన్నారు. తిరుపతి తుడా పరిధిలోని 8 నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పృధ్వి రెడ్డి, గవ్వల అశోక్, జీవన్ రాయల్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ హరితవిప్లవానికి బ్లూ ప్రింట్

**పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ ఏర్పాటుతో సీమకు మహర్దశ**

**లోకేష్ కు అభినందనలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**



నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో.. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ..., రెన్యూ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

**మే 16,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ పాలసీ హరిత విప్లవానికి బ్లూ ఫ్రింట్ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని.., రాయలసీమలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ ఏర్పాటుతో సీమకు మహర్దశ పట్టనుందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లిలో 22 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్ కు శుక్రవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు శంకుస్థాపన చేసిన నేపథ్యంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లోకేష్ బాబుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఉత్పత్తి అయ్యే ప్రతి మెగావాట్ విద్యుత్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుందని, భారతదేశాన్ని ముందుండి నడిపించే శక్తిరథానికి ఆంధ్రప్రదేశ్ సారధ్యం వహిస్తుందన్నారు. భారతదేశంలో గ్రీన్ పవర్ హౌస్ గా మారుతున్న ఆంధ్రప్రదేశ్ పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన రెన్యూ చైర్మన్, సిఇఓ సుమంత్ సిన్హాకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చైర్మన్ సుమంత్ సిన్హా మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్కు వచ్చిందన్నారు. ఇందులో నారా లోకేష్ బాబు కృషి ఎనలేదని, తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి నారా లోకేష్ బాబు అడుగులేస్తున్నారని చిత్తూరు ఎంపీ కొనియాడారు. పునరుత్పాదక ఇంధన పెట్టుబడులకు సంబంధించి 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనే లక్ష్యంగా లోకేష్ బాబు ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ పై నమ్మకంతో పాటు గ్రీన్ ఎనర్జీ లక్ష్యాల సాధనకు ఏపీ సిద్ధంగా ఉందనడానికి ఇదో నిదర్శనమన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందనీ.,. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుందని చెప్పారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## రహదారి కబ్జాపై విచారణ చేపట్టండి తెలుగుదేశం పార్టీ డిమాండ్.




**మే.16 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్.శంకర్.** ప్రభుత్వం నిధులతో చేపట్టిన ప్రజా రహదారులు. బంగ్లాలు తదితర ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు కబ్జా జరుగుతున్న.అనంతగిరి మండల శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరికాదని. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సివేరిసుబ్బారావు. జన్ని చిట్టిబాబు.మోస్య రంజిత్.వంజరపు శంకరరావు లు. శుక్రవారం నాడు మండల కేంద్రమైన అనంతగిరిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు. ముఖ్యంగా ప్రజా రహదారి కబ్జాపై ఇటీవల కాలంలో ప్రజా జ్యోతి దినపత్రికలో వెలువడిన కథనాలు. ప్రజా ఫిర్యాదులను ఆధారంగాచేసుకుని అనంతగిరి మండల రెవెన్యూ అధికారికి నేరుగా నాయకులుకలిసి ఫిర్యాదు చేసి వాస్తవాలను వివరించినప్పటికీ.అధికారుల నుండి కనీస స్పందన లేదని అధికారి తీరిపై పాడేరు సబ్ కలెక్టర్.ప్రాజెక్ట్ అధికారులకు స్వయంగా కలిసి ఫిర్యాదు చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో భూ కబ్జాలు.రహదారి కబ్జాలు అధికారుల కనుసన్నలలో అప్పట్లో జరగడం వలన. అదే అధికారులు ప్రస్తుతం ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం వలన. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక మండల శాఖ అధికారులు ఇంకా వైసీపీ పాలనలో వారి పనితీరు ఇప్పటికీ మార్చుకోకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ ప్రజా అభివృద్ధిని ఆటంకపరుస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లకుండా నీరుగారిస్తున్నారని.అధికారులు తీరుపై నాయకులు ధ్వజమెత్తారు. అనంతగిరి మండలంలో జరుగుతున్న ప్రజా రహదారుల కబ్జాపై తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి దొర దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం



**బద్వేల్ మే 16 (ప్రజా జ్యోతి న్యూస్)** దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ జె. వినయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఎలా వ్యాప్తి చెందుతాయో దాన్ని నివారణ చర్యలు తగిన జాగ్రత్తలు సలహాలు సూచనలు వైద్య సిబ్బందికి మరియు ఆశా కార్యకర్తలకు వివరించారు, అనంతము ప్రతినెల మూడో శనివారం నందు స్వచ్ఛంద స్వర్ణాంధ్ర ప్రోగ్రాం లో భాగంలో ఇంటి పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి వారము ఫ్రైడే డ్రై డే పాటించి నీటి నిల్వ ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేసుకొని దోమల నివారణ కొరకు పాటుపడతారని ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలతో ఎన్జీవోమ్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయకుమార్ మెడికల్ ఆఫీసర్, తొట్టిగారిపల్లి, డాక్టర్.శరచంద్ర, డాక్టర్ శ్రీనివాసులు. డాక్టర్ సౌమ్య. డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ టీ.నర్సింహారెడ్డి,బి వెంగయ్య ఎడ్యుకేటర్. వి. శివరాం రెడ్డి హెల్త్ సూపర్వైజర్లు సురేంద్ర నగర్ కోటవీధి గాంధీనగర్ ఏ. ఎన్. యం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్ర అధ్యాపకులు గోవిందరెడ్డికి డాక్టరేట్ ప్రధానం



**బద్వేల్ మే 16 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్ర విభాగంలో ఆచార్య వై.వి.రామిరెడ్డి పర్యవేక్షణలో " ఫిజికో కెమికల్ ప్రాపర్టీస్ ఆఫ్ బైనరీ ఆర్గానిక్ లిక్విడ్ మిక్సర్ త్రూ ఎఫ్.టి.ఐ.ఆర్ స్పెక్ట్రల్ అనాలసిస్ " అనే అంశంపై పరిశోధన చేసినందుకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు బద్వేల్ మండలం పోలుగారిపల్లె గ్రామమునకు చెందిన కత్తెరపల్లె రామిరెడ్డి - చెన్నమ్మ ల కుమారుడు గోవిందరెడ్డి కి డాక్టరేట్ ను ప్రదానం చేయడం జరిగింది. గోవిందరెడ్డి కడపలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తు న్నారు. పాఠశాల సహాయకులుగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన గోవిందరెడ్డి, ఆ తర్వాత జూనియర్ లెక్చరర్ గా ఎంపికయ్యారు. పోరుమామిళ్ల, బద్వేలు, ప్రాంతాలలో పనిచేసి ప్రస్తుతం కడపలో బాలికల జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా గోవింద రెడ్డి మాట్లాడుతూ రసాయన శాస్త్రంలో డాక్టరేట్ సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రసాయన శాస్త్రం పట్ల తనకున్న ఆసక్తే దానిపై పరిశోధన చేయడానికి తోడ్పడిందన్నారు. ఈ పరిశోధన ద్వారా రసాయనిక శాస్త్రంలో మరిన్ని విషయాలను తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వైవిఆర్




గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి): గుంతకల్లు మండలంలోని మొలకలపెంట గ్రామంలో కావాలి రామచంద్ర కుమారుడి వివాహ కార్యక్రమంలో గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అక్రమ రవాణ నియంత్రణకు రైళ్ళలో ఆకస్మిక తనిఖీలు

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఇతర రాష్ట్రాల నుండి ప్రయాణికుల రద్దీతో వచ్చే ట్రైన్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ట్రైన్స్ లో కుణ్ణంగా తనిఖీలు చేపట్టిన బాంబ్, డాగ్ స్క్వాడ్స్, పోలీసు సిబ్బంది, అధికారులు ఆకస్మిక ట్రైన్ తనిఖీల్లో పట్టుబడిన 20.5 కిలోల గంజాయి, నలుగురు నిందితులు. విజయనగరం జిల్లాలో గంజాయి, మద్యం, ప్రేలుడు సామగ్రి, డ్రగ్స్, గుట్కాల అక్రమ రవాణ నియంత్రణకుమరియు అనుమానస్పద వ్యక్తులను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొనేందుకు ప్రయాణికులతో రద్దీగా వెళ్లే మూడు ట్రైన్స్ ను లక్ష్యంగా చేసుకొని మే 15న ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – జిల్లాలో మద్యం, గంజాయి, మందుగుండు, ప్రేలుడు, డ్రగ్స్, గుట్కాల అక్రమ రవాణ నియంత్రణకు, అనుమానస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకొనే లక్ష్యంతో చీపురుపల్లి, బొబ్బిలి, ఎస్.కోట రైల్వే స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబ్బంది, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో తనిఖీలు చేపట్టామన్నారు. బొబ్బిలి రైల్వే స్టేషనులో కోరాపుట్ నుండి విశాఖపట్నం వెళ్ళే డి.ఎం.యు., చీపురుపల్లి రైల్వే స్టేషనులో గుణుపూరు నుండి విశాఖపట్నం వెళ్ళే ట్రైన్, ఎస్.కోట రైల్వే స్టేషనులో కిరండల్ నుండి విశాఖపట్నం వెళ్ళే ట్రైన్లను లక్ష్యంగా చేసుకొని పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారన్నారు. తనిఖీల్లో ట్రైన్స్ లో ప్రయాణించే పాసింజర్స్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి, ఒక్కొక్క కంపార్టుమెంటును ఇద్దరు ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, డాగ్, బాంబ్ స్క్వాడ్స్ తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో ట్రైన్లను ఆయా పోలీసు స్టేషనులో నిలిపి వేయకుండా, ఆయా ట్రైన్స్ ను పోలీసు అధికారులు, సిబ్బంది కొత్తవలస వెళ్ళేంత వరకు ప్రయాణించి, ప్రయాణికుల బ్యాగులు, లగేజ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసారన్నారు. ఈ తనిఖీల్లో ఎస్టీఎఫ్, బాంబ్ డిస్పోజల్ టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ కూడా పాల్గొన్నాయి. ఈ తనిఖీలు చేపట్టే ముందు ట్రైన్స్ లో చేపట్టాల్సిన విధుల గురించి విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఎస్.కోట రైల్వే స్టేషను వద్ద, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి బొబ్బిలి రైల్వే స్టేషను వద్ద, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు చీపురుపల్లి రైల్వే స్టేషను వద్ద రైడ్స్ లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది, ఎస్టీఎఫ్, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలకు దిశా నిర్దేశం చేసారు. ఈ అకస్మిక తనిఖీల్లో 20.5 కిలోల గంజాయి, నలుగురు నిందితులు పట్టుబడగా, తదుపరి చర్యల నిమిత్తం జి.అర్.పి.పోలీసులకు అప్పగించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ తరహా తనిఖీలను భవిష్యత్తులో కూడా కొనసాగించి, నేర నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు చేపడతామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ తనిఖీలను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురువల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించగా, తనిఖీల్లో బొబ్బిలి సిఐ కే.సతీష్ కుమార్, చీపురుపల్లి సిఐ శంకర్రావు, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, ఎస్.కోట సిఐ వి.నారాయణ మూర్తి, ఎస్. కోట రూరల్ సిఐ ఎల్. అప్పలనాయుడు, కొత్తవలస సిఐ సిహెచ్.షణ్ముఖరావు, ఎల్.భాస్కరరావు, శోభన్ బాబు, మూడు సబ్ డివిజన్లకు చెందిన 30మంది ఎస్ఐలు, 150మంది పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీమ్స్ పాల్గొన్నాయి.







# క్షేత్రస్థాయిలో మహిళా సంరక్షణ, పోలీసు సిబ్బది విధులే క్రియాశీలకం...

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** గ్రామస్థాయిలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ పాత నేరస్థులు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు, ఒంటరి మహిళలు, శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమయ్యే అంశాలు గురించి సంపూర్ణ అవగాహన ఉండాలన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ నేర నియంత్రణకు క్షేత్ర స్థాయిలో మహిళా సంరక్షణ పోలీసులు (ఎం.ఎస్.పి.లు), పోలీసు సిబ్బంది నిర్వహించే విధులే క్రియాశీలకమని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 16న అన్నారు. డెంకాడ పోలీసు స్టేషను ప్రక్కనే అభివృద్ధిపర్చిన భవనంలో ఏర్పాటు చేసిన భోగాపురం సర్కిల్ కార్యాలయాన్ని, సిఐ చాంబరును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రారంభించి, పోలీసు స్టేషన్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. అనంతరం, మహిళా సంరక్షణ పోలీసులు (ఎం.ఎస్.పి.లు), పోలీసు స్టేషను సిబ్బందితో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మమేకమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – నేర నియంత్రణ, సమాచార సేకరణ, నిఘా ఏర్పాటు చేయుటలో క్షేత్ర స్థాయిలో మహిళా సంరక్షణ పోలీసులు, దత్తత పోలీసులు నిర్వహించే విధులే క్రియాశీలకమన్నారు. మహిళా పోలీసులు నిర్వహించే విధులను పర్యవేక్షించేందుకు ఇటీవలనే ప్రత్యేకంగా వెబ్సైట్ను ప్రారంభించామన్నారు. ఈ వెబ్సైట్ మహిళా సంరక్షణ పోలీసులకు ఏవిధంగా ఉపయోగపడుతున్నదన్న విషయాలను ఎం.ఎస్.పి.లను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఎం.ఎస్.పి.లు తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేయాలని, క్రొత్తగా వచ్చే వ్యక్తులు గురించి, ఒంటరి మహిళలు, పాత నేరస్థులు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన గురించి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా, నేర నియంత్రణకు ముఖ్య ప్రాంతాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు చొరవ చూపాలన్నారు. ఎం.ఎస్.పి.లు నిర్వహించే విధులను ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా రూపొందించిన వెబ్సైట్లో నిక్షిప్తం చేయాలన్నారు. వెబ్సైట్లో నిక్షిప్తం చేసిన విధులను ప్రతీ మాసం పర్యవేక్షించి, ఉత్తమంగా సేవలందించే వారిని ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం, భోగాపురం సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బందితో మమేకమయ్యారు. ఈ-బీట్స్ సమర్ధవంతంగా అమలు చేయాలని, దత్తతగా గ్రామాలను విధిగా సందర్శించాలని, గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, సమాచారాన్ని సంబంధిత ఎస్.హెచ్.ఓ.కు అందించాలన్నారు. దత్తత గ్రామంలో నిఘా ఏర్పాటు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు, భూతగాదాలు గురించి కుణ్ణంగా తెలుసుకోవాలని, సమాచారాన్ని ఉన్నతాధికారులకు సకాలంలో అందించాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులు, సిబ్బంది, ఎం.ఎస్.పి.లు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్పీ సిఐలు ఎవి లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్ఐలు ఎ.సన్యాసి నాయుడు, ఐ.దుర్గా ప్రసాద్, గణేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.








## కనుల పండుగ కరివేముల శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీదేవి భూదేవి,

# కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవం





**గుంతకల్లు మే 16 (ప్రజాజ్యోతి):** కరివేముల గ్రామంలో దేవనకొండ మండలం కర్నూలు జిల్లా బాలల శ్రీ శ్రీ శ్రీచెన్నకేశవులు స్వామి ఆలయంలో జరుగుచున్న ఉత్సవాల్లో భాగంగా గ్రామ పెద్దల సహకారంతో శుక్రవారం వేద పండితుల సారథ్యంలో తెల్లవారు జాము నుండి అభిషేకాలు హోమాలు శ్రీ చెన్నకేశవుల స్వామి కళ్యాణ మహోత్సవం మరియు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగినది.ఆలయ ధర్మకర్తలు తలారి పరశు రాముడు,శకుంతలమ్మ దంపతులను కరివేముల గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. కరివేముల గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఆలయ అర్చకులు వెళ్లి కరివేముల గ్రామానికి రావాలని గుంతకల్లు మండలం కసాపురం గ్రామం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ధర్మకర్తలు తలారి శకుంతలమ్మ పరశురాముడు సహకారం అందించడం వలన విజయవంతంగా జరిగిందన్నారు.అనంతరం పెద్ద ఎత్తున అన్న ప్రసాదం వితరణ జరిగినది. సాయంత్రం శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ లక్ష్మీ నారాయణ స్వాముల గ్రామోత్సవం మహా అద్భుతంగా జరిగింది. గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ మా గ్రామం ఆలయంలో శ్రీ లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణం జరిపించాలని అనుకున్నప్ప టి నుండి వర్షాలు రావడం చాలా శుభ పరిణామంగా భావిస్తున్నాం అని అన్నారు. మాకు సహకారం అందించిన ధర్మకర్తలకు గ్రామం ప్రజలతర పున ధన్యవాదాలు తెలియజే శారు.ఆలయ అర్చకులు జ్యోతిరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పెద్దలు అందరూ ఐక్యతతో ఈ వేడుకలని ఘనంగా చేయడం జరిగినది.వెంకటేష్ మాట్లాడు తూ చాలా చాలా ఆనందంగా ఉంది ఇద్దరి స్వాముల కళ్యాణాలు చూడడం అదృష్టంగా భావిస్తున్నామ న్నారు.తలారి పరుశురాము డు మాట్లాడుతూ గ్రామము ప్రజలు అందరూ సుఖసంతో షాలతో ఉండాలని శుక్రవారం ఈ కళ్యాణాలు జరగడం ఎక్కడ ఎవరు చూడనటు వంటి కళ్యాణం శ్రీ చెన్నకేశవ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం చూడడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో కరివేముల గ్రామ ప్రజలు మహిళలు ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## లోకేష్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్ ఏర్పాటు

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ యాంకర్ వాయిస్ మే 16** పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్ ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రజలు హాజరై రోడ్లు, మంచినీరు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు, బుట్టాయిగూడెం లో హిందూ శశానివాడిగా,తదితర అంశాలపై వినతులు అందజేశారు ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని, అదేవిధంగా ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకు వెళ్తానని నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేస్తున్నామని అందరూ బాగుండేలా పాలన కొనసాగుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, మొగపర్తి సోంబాబు, పారేపల్లి నరేష్, ములిశెట్టి నాగు, శీలం వెంకటేశ్వరావు, ఉండవల్లి సోమసుందరం తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలి

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసిన ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్




**గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా గుత్తి పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను గుత్తి పట్టణంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్ కలవడం జరిగింది.ఇందులో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా నెలకొన్న ప్రభుత్వ రంగ విద్యా సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలు,సంక్షేమ వసతి గృహాల్లో సరైన మౌలిక వసతులు లేకపోవడం, ముఖ్యంగా గుంతకల్లు పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి నారా లోకేష్ తో చర్చించడం జరిగినది.సానుకూల గా స్పందించిన నారా లోకేష్ త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చేస్తామని అని హామీ ఇవ్వడం జరిగిందని శివరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గుంతకల్లు నగర ఉపాధ్యక్షు లు వసీమ్ ఖాన్ పాల్గొనడం జరిగింది.

## ఎండలో ఉపాధి హామీ కూలీల కష్టాలు...

## మౌలిక సదుపాయాలు కరువు..



**శృంగవరపుకోట,ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర. ఎస్.కోట** మండలం సీతంపేట గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం కింద పనులు ఇవ్వడానికి కూలీల హాజరు నమోదు చేసే ప్రక్రియలో మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల కూలీలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సీతంపేట గ్రామం వద్ద ఉన్న చెరువు భాగానికి ఆనుకున్న రోడ్డు ప్రదేశంలో, ఎండలో గంటల తరబడి నిలబడి, వందలాది మంది కూలీలు సూర్య తాపాన్ని భరించాల్సి వస్తోంది. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కొర్రాయి బంగారమ్మ.అయితే, ఈ ప్రదేశంలో కూలీలు నిలబడటానికి గానీ, విశ్రాంతి తీసుకోవడానికి గానీ ఛాయా పందాలు, తాగునీరు లేదా టాయిలెట్ సదుపాయాలు ఏవీ లేవు. ఫలితంగా, ఉదయం 11 గంటల నుంచే మధ్యరోడ్డుపై నిలబడి, వేడికి గురవుతూ హాజరు కావల్సిన బాధాకర పరిస్థితి ఏర్పడింది. హాజరు నమోదు ప్రదేశంలో ఛాయా పందిరిలు ఏర్పాటు చేయాలని, తాగునీటి సదుపాయాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## చెత్త నుండి సంపద కేంద్రాలను సంపూర్ణ వినియోగంలోనికి తీసుకు రావాలి ...

**సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రాజెక్టు జిల్లా కోఆర్డినేటర్ గుర్రాల ప్రసంగి రాజు**

ప్రతి గ్రామ పంచాయతీలో నిర్మించిన చెత్త నుండి సంపద కేంద్రాలను సంపూర్ణ వినియోగంలోనికి తీసుకు రావాలని సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రాజెక్టు జిల్లా కోఆర్డినేటర్ గుర్రాల ప్రసంగి రాజు కోరారు. శుక్రవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రాజెక్టు ను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని దీనిపై నిర్లక్ష్యం తగదని అందుకు ప్రతీ సర్పంచ్ కార్యదర్శులు తక్షణమే అమలు చేయాలని అన్నారు. సమస్యలు, కారణాలుతో కాకుండా ఫలితాలు వైపు దృష్టి సారించి ఆదాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతీ రోజు ఇళ్లనుండి తడి మరియు పొడి చెత్తలను తప్పని సరిగా సేకరించే విధముగా ప్రతీ పంచాయతీ పనిచేయాలని అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని కోరారు. సేకరించిన తడిచెత్త నుండి వర్మీ కంపోస్టును తయారు చేటం వలన అదేవిధంగా పొడి చెత్తలను విక్రయించటం ద్వారా ఆర్ధిక వనరులు సమకూర్చుకో వచ్చని తెలిపారు. ప్రతీ 250 కుటుంబాలకు ఒక హరిత రాయబారి ఖచ్చితంగా ఉండేవిధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ షెడ్ దగ్గర 11 రకాల రిజస్టర్లు నిర్వహించాలన్నారు. ఎంపిడిఓ సిహెచ్ శ్రీనివాస బాబు మాట్లాడుతూ పేరుకు పోయిన చెత్తకుప్పలను కాల్చకుండా సహజ సిద్ధంగా వేరు చేసి తొలగించాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన నివేదికలను సకాలంలో ఇవ్వాలని కోరారు.

# సైనికుల వెంటే మనమంతా.
# దేశ రక్షణలో ప్రజా భాగస్వామ్యం.

**తిరుపతి లో ఘనంగా తిరంగా ర్యాలీ**

**మే 16,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** తిరుపతి నగరంలో జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో బిజెపి టిడిపి జనసేన పార్టీ నాయకులు , మాజీ సైనికులు,ముస్లిం మైనారిటీలు, సామాజికవేత్తలు,వస్త్ర వ్యాపారస్తుల సంఘం, పారిశ్రామిక వేత్తలు,ప్రజా సంఘాలు యువత , విద్యార్థులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై జవాన్ ,భారత్ మాతాకీ జై ,జై హింద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ జాతీయ జెండాతో ఎంఆర్ పల్లి సర్కిల్ నుంచి అన్నమయ్య సర్కిల్ వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. భరతమాత,భారత్ సైనికుల వేషధారణలలో చిన్నారులు తిరంగా ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను "ఆపరేషన్ సింధూర్" తో ఆడపడుచుల నుదుటున పసుపు కుంకుమలను చెరిపేసిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను,మానవ మృగాలను మట్టికరిపించి ప్రపంచ దేశాలకు భారత్ సైనికుల సత్తాను చాటారని కొనియాడారు భారతదేశంలో 140 కోట్ల మంది ప్రజలు కంటి నిండా గుండెల పై చేయి వేసుకొని నిద్రపోతున్నారంటే దానికి ప్రధాన కారణం భారత దేశ సరిహద్దులలో మన సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ ప్రజలను రక్షిస్తున్నారని వారికి 140 కోట్ల మంది భారతీయులు కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా "భారతదేశమంతా మీ వెంటే" అంటూ తిరంగా ర్యాలీ ద్వారా దేశవ్యాప్తంగా సంఘీభావం తెలుపుతున్నారన్నారు! నరేంద్ర మోడీ నాయకత్వంతో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశాన్నయినా



భారతదేశం ఉపేక్షించదని ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచ దేశాలకు సందేశం ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్ లో అమరవీరులైన భారత్ సైనికులకు జోహార్లు అమర్ రహే అంటూ శ్రద్ధాంజలి ఘటించారు! భరతమాత, భారత్ సైనికుల వేషధారణలలో చిన్నారులు తిరంగా ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, ముని సుబ్రహ్మణ్యం, చంద్రప్ప, వరప్రసాద్, విశ్వనాథ్, నరేష్, వేదవతి, నవీన్ కుమార్ రెడ్డి, దస్తగిరి, ప్రభాకర్, ఉమ,మధుసూదన్, హరినాథ్ రెడ్డి ,పృథ్వీ, తేజ పార్థు, నవీన్రాయల్, టీడీపీ నాయకులు ఆర్ సి మునికృష్ణ ,రుద్రకోటి సదాశివం, కృష్ణ యాదవ్, మండ్యం శ్రీనివాసులు, జనసేన పార్టీ ల నాయకులు దేవర మనోహర, చందు, కార్పొరేటర్లు ఎస్కే బాబు, న్యాయవాదులు, మాజీ సైనికులు,ముస్లిం సంఘాల నాయకులు ఇమ్రాన్, సామాజికవేత్తలు,వస్త్ర వ్యాపారస్తుల సంఘం, హోటల్స్ అసోసియేషన్, పారిశ్రామికవేత్తలు,ప్రజా సంఘాలు యువత , విద్యార్థులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నవోదయం 2.0 లో భాగంగా
# సారా వ్యసనానికి అలవాటు పడి మానివేసిన





పోలవరం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నాటు సారా నిర్మూలనలో భాగంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు, పోలవరం ఎక్సైజ్ సి ఐ వీరబ్రహ్మం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిన్టెంట్ అజయ్ కుమార్ సింగ్, ఏలూరు డిఆర్డిఏ పీఎం ఈ అనిత ఏపీడి రాజబాబు ఉన్నతి ఏపిఎం సుమతి పాల్గొన్నారు అనంతరం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిన్టెంట్ మాట్లాడుతూ సారా తయారీ విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై ఆ పనులు మానుకోవాలని సూచించారు నవోదయం 2.0 ద్వారా అర్హులైన వారికి ప్రత్యమ్నాయంగా ఉపాధి పొందేటట్లు చర్యలు చేపడతామని ఆయన అన్నారు. అలాగే పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం మండలాల వెలుగు ఏపిఎం లతో ఈ సమావేశాన్ని నిర్వహించామని ఆయన తెలియజేశారు. అర్హులైన సభ్యులకు వెలుగు ద్వారా ఉపాధి పొందేటట్లు చూడాలని ఆయన కోరారు.ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబందిత రాయితీలను, పథకాలను అందేలా చూడాలని మూడు మండలాల ఏపీఎంలను ఆయన కోరారు. అనంతరం డి ఆర్ డి ఏ పీఎం అనిత సభ్యులతో మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలలో ఉండి అర్హత కలిగిన సభ్యులకు బ్యాంకు లింకేజ్ స్త్రీనిది, ఉన్నతి, సిఐఎఫ్ వంటి వాటి ద్వారా రుణాలు అందించి ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు చేసుకోవాలని ఎవరెవరు ఏ ఏ జీవనోపాదులు చేపడతారో దానికి అవసరమయ్యే సొమ్ము ఏ ఫండ్ నుండి ఇవ్వటానికి అవకాశం ఉంది అనే విషయాలు సభ్యులతో చర్చించడం జరిగిందని ఆమె తెలియజేశారు.

# పిఎసిఎస్ ఆక్రమణ స్థలాలపై అధికారుల ఉక్కుపాదం
## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సర్వే నిర్వహించిన అధికారులు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం స్థల ఆక్రమణ పై రెవెన్యూ సర్వే అధికారులు ఉక్కుపాదం మోపారు. ఆక్రమణకు గురైన పిఎసిఎస్ స్థలాలపై శుక్రవారం సర్వే నిర్వహించారు.పొందూరు పిఎసిఎస్ కు మేజర్ పంచాయతీ పరిధిలో జోగన్న పేట గ్రామం వద్ద 408 సర్వే నెంబర్ లో 23.5 సెంట్ల విలువైన స్థలం ఉంది.స్థలానికి సంబంధించి అన్ని రకాల డాక్యుమెంట్లు పిఎసిఎస్ అధికారులు వద్ద ఉన్నాయి. ఈ స్థలంలో వైసిపి ప్రభుత్వ హయంలో సుమారు 8 సెంట్ల స్థలం ఆక్రమించారు. ఇక్కడ సెంటు స్థలం 7 నుండి 8 లక్షల విలువ చేస్తుంది. ఇటీవల మండల పరిషత్ సమావేశంలో ఆక్రమణ పై ఎమ్మెల్యే కోణ రవికుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన



రవికుమార్ తక్షణమే ఆక్రమణ స్థలంలో ఉన్న అరటి చెట్లను తొలగించి స్థలాన్ని పిఎసిఎస్ కు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే పోలీస్ భద్రత తీసుకోవాలని పిఎసిఎస్ సి.ఈ. ఓ పాపినాయుడు ను ఆదేశించారు. రవికుమార్ ఆదేశాలతో 408 సర్వే నెంబర్ లో సర్వే నిర్వహించి ఆక్రమణ స్థలం పిఎసిఎస్ కు చెందినది అని గుర్తించి తహసీల్దార్ కు నివేదించారు. ఈ సర్వే పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే చేసి ఆక్రమణ స్థలాన్ని ఎందుకు స్వాదీనం చేసుకోలేదని రెవెన్యూ , పిఎసిఎస్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ సర్వే లో సర్వేయర్ గణపతి , ప్రసాద్ , శ్రావ్య , పిఎసిఎస్ సి.ఈ. ఓ వై పాపి నాయుడు తదితరులు ఉన్నారు. పిఎసిఎస్ స్థలం తో పాటు పొందూరు పట్టణంలో ప్రభుత్వ , దేవాదాయ భూములు ఆక్రమణలకు గురి అవుతూనే ఉన్నాయి .ఇటీవల పొందూరు లో గల 198 , 241,6-3 , 173 విలువైన శాలి హౌండం ట్రస్టు భూముల పైన ట్రస్టు చైర్మన్ మధు రెడ్డి ఎమ్మెల్యే రవికుమార్ కు రెవెన్యూ , దేవాదాయ శాఖ పోలిసులకు ఫిర్యాదు చేశారు.

## శృంగవరపుకోట పట్టణంలో
## రేణుకా సోలార్ షోరూం..



**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట పట్టణం లో రేణుకా సోలార్ షోరూం శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లాలలిత కుమారి ప్రారంభించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో సౌరవిద్యుత్ వినియోగం చాలా అవసరం అని ప్రస్తుతము ఒక్కో నియోజకవర్గం కి 10 వేల మంది వినియోగదారులు లక్ష్యం కాగా ఈ లక్ష్యాన్ని అన్ని నియోజకవర్గాల కంటే మన నియోజకవరం పూర్తి చేయుటకు అందరూ ముందుకు రావాలని మరియు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ 78,000 వరకు వినియోగించుకోవాలని అందుకు శృంగవరపుకోట లో రేణుకా సోలార్ ప్రారంభించడానికి ఆనందంగా ఉందని తెలియజేసారు కార్యక్రమంలో స్థానిక నాయకులు .మల్లేశ్వరరావు , నానిజీ,రెడ్డి వెంకన్న ,వాసు , చెల్లయ్య , కిరణ్ మరియు విద్యుత్ సంస్థ ఎగ్జికూటివ్ ఇ%శీ%జనీరు జి సురేష్ బాబు , అసిస్టెంట్ డి .ఈ మరియు యెస్.కో ఏఈ పాల్గొన్నారు.

## ఈనెల 18న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజిఈఏ) గుంతకల్లు తాలూకా ఎన్నికలు

**గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజిఈఏ) గుంతకల్లు తాలూకా లో ఆ సంఘ ఎన్నికలు ఈనెల 18వ తేదీ ఆదివారం నిర్వహించను న్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా జిల్లా సహాధ్యక్షు లు వేణుగోపాల్,సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కేసీ నాగరాజు ని నియమించడం జరిగింది.ఈ ఎన్నికలు గుంతకల్లులోని కమర్షియల్ టాక్స్ ఆఫీస్ ఆవరణం నందు సాయంత్రం ఆదివారం 4 గంటలకు జరుగునని ఉద్యోగ,ఉపాధ్యా యులు అందరూ ఈ ఎన్నికలలో పాల్గొనవలసిం దిగా తెలియజేశారు.

## గుమ్మడి లక్ష్మణ భూమి కబ్జా
## న్యాయం కోరుతూ రోడ్ ఎక్కిన బాధితుడు.



**మే.16 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్. శంకర్.** భూ సమస్యలతో సతమతమవుతున్న భీం పోలు పంచాయతీ ప్రజలు ఎప్పుడు ఏమి జరుగుతుందోనని హరి చేతుల్లో పెట్టుకొని కాలం గడుపుతున్నారు. అల్లూరి జిల్లా. అనంతగిరి మండలం భీం పోలు పంచాయతీ పరిధి సరియా పల్లిగ్రామానికి చెందిన. గుమ్మడిలక్ష్మణ కు సరి య పల్లి రెవెన్యూ గ్రామం 69.సర్వే నంబర్ లో ఒక ఎకరా భూమి భూమి ఉంది ఈ భూమి తాతా ముత్తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన భూమిగనుక సదరు వ్యక్తి వ్యవసాయం చేస్తూ కుటుంబంతో జీవనం సాగించేవాడు అయితే ఈ మధ్యకాలంలో భీం పోలు గ్రామానికి చెందిన భీం పోలు పంచాయతీ ఉప సర్పంచ్ మామిడి అప్పలకొండ. అతని కుటుంబ సభ్యులు తామరపల్లిఅప్పారావు. స్థానిక ఎం.పీ.టీ.సీ లు కుమ్మక్కై కబ్జా చేశారని బాధితుడు గుమ్మడి లక్ష్మణ. స్థానిక ప్రజలు. భీం పోలుసర్పంచ్ విమలమ్మ ఆధ్వర్యంలోమండల కేంద్రమైన అనంతగిరిఅంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపడుతూ పలు నినాదాలు చేశారు. భూ బాధితుడు మాట్లాడుతూ 1971. నుండి నేటి వరకు భూమి హక్కు పత్రాలు నా తల్లి పేరు మీదే ఉన్నాయని. భీం పోలు శివ. గంటల సతీషఅనే వ్యక్తుల వలన అనేక అరాచకాలు జరుగుతున్నాయని బాధితుడు లక్ష్మణ్ ప్రజా జ్యోతి కి తెలిపారు. భూ కబ్జాపై జిల్లా కలెక్టర్.సబ్ కలెక్టర్. స్థానిక ఎమ్మార్వో. ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసిన నేటి వరకు న్యాయం జరగలేదని స్పష్టం చేశారు. ఉన్న ఎకరా భూమి కబ్జాకు గురి కావడంతో వ్యవసాయం లేక ఒక పూట తిండి కూడా భార్య పిల్లలకు పెట్టలేని దుస్థితిలో నన్ను కబ్జాకోర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందాడు. భూమిని స్వాధీనపరచుకొని కబ్జాదారులు ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి అయినా వ్యక్తి భూమి కట్టబట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని ఆరోపించాడు.

## బుట్టాయిగూడెం గ్రీవెన్స్‌లో హిందూ శశానివాటి క,తదితర అంశాలపై వినతులు,,

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బి. శ్రీనివాసులు**




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 16** పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్ ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రజలు హాజరై రోడ్లు, మంచినీరు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు, బుట్టాయిగూడెం లో హిందూ శశానివాటి క,తదితర అంశాలపై వినతులు అందజేశారు ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని, అదేవిధంగా ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకు వెళ్తానని నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేస్తున్నామని అందరూ బాగుండేలా పాలన కొనసాగుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, మొగపర్తి సోంబాబు, పారేపల్లి నరేష్, ములిశెట్టి నాగు, శీలం వెంకటేశ్వరావు, ఉండవల్లి సోమసుందరం తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**వ్యవసాయ యాంత్రీకరణతో రైతులకు మేలు**

**యంత్రాల వలన కూలీల ఖర్చు , సమయం ఆదా**

**ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**







**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి . యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస విజ్ఞాన కేంద్రంలో ఎస్.ఎం. ఎ.ఎం అండ్ ఎఫ్.ఎన్.ఎస్ పథకం ద్వారా రాయితీ పై రైతన్నలకు వ్యవసాయ యాంత్రీకరణ ఉపకరణములు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ పథకాలు ద్వారా వ్యవసాయం కి ఉపయోగపడే అన్ని రకాల పరికరాలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. వ్యవసాయ పనుల కోసం యంత్రాలను అందించడం ద్వారా కూలీల ఖర్చు తగ్గుతుందన్నారు. వ్యవసాయం లో యంత్రాల వినియోగాన్ని పెంచడం వలన సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు.దీంతో ఉత్పత్తి పెరిగి రైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని త్వరలోనే ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అందించి ప్రతీ రైతుకు పెట్టుబడి సాయం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న ఈ యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరు గట్ల విశ్వ ప్రసాద్ ,డిసిసిబి చైర్మెన్ శివాల సూర్యనారాయణ ,జె.డి కె త్రినాథ స్వామి , ఏ.డి లు శ్రీనివాస్ రావు ,రజినీ,రాజగోపాల్ ,నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు బి బాబ్జీ , మోహన్ , పద్మనాభం , శ్రీనివాస రావు , ,రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి రామానాయుడు జోక్యంతో రైతులకు ధాన్యం తలుపుల సమస్య పరిష్కారం



**పాలకొల్లు ప్రజాజ్యోతి న్యూస్ కొట్టి రామం మే 16.** పోడూరు మండలం పెనుమదంలో దాళ్వా పంట ధాన్యం అమ్మడానికి రైతులకు రైతు సేవా కేంద్రం వద్ద నుండి తగినన్ని ధాన్యం సంచులు సరఫరా లేకపోవటంతో మంత్రి రామానాయుడు జోక్యంతో రైతుల సమస్య పరిష్కారమయ్యింది. పెనుమదంలో దాళ్వా పంటకు ఎకరాకు దిగుబడి బాగా రావడం వల్ల రైతులకు ఎక్కువ సంచులు అవసరమవుతుండటం తో సంచుల కొరత, దాన్యంకొనుగోలుటార్గెట్ పెంచవలసిన పరిస్థితి ఏర్పడింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పెనుమదం నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడలి ఆంజనేయులు ఇతర నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకు వెళ్లారు. మంత్రి రామానాయుడు పెనుమదంలో రైతులకు తగిన సంచులు సరఫరాకు, కొనుగోలుకు టార్గెట్ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దానితో అధికారులు పెనుమదం వచ్చి రైతులకు సంచులు డిస్ట్రిబ్యూషన్ చేయించటం జరిగింది టార్గెట్లు కూడా పెంచడం జరిగింది ఈ సందర్భంగా రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి గారికి కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## నడింపల్లి లక్ష్మీకి రూ10వేలు ఆర్థిక సాయం అందజేసిన వసుధ పౌండేషన్.



**పోడూరు, మే 16,ప్రజాజ్యోతి న్యూస్.** అనారోగ్యంతో ఉన్న పేదలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ మాజీ సెక్రటరీ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ డిటిడిసి బాబు అన్నారు. పోడూరు మండలం జున్నూరు గ్రామానికి చెందిన వృద్ధురాలు నడింపల్లి లక్ష్మి (70) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పేదరికంతో వైద్య ఖర్చులకు కూడా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆమె దయనీయ పరిస్థితి గురించి డిటిడిసి బాబు, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ బుద్ధరాజు ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు దృష్టికి తెలియజేశారు. దీంతో ఆయన ఫౌండేషన్ తరపున రూ. 10వేల ఆర్థిక సాయం చెక్కు రూపంలో పంపించారు. గ్రామ ప్రముఖులు డిటిడిసి బాబు చేతుల మీదుగా శుక్రవారం వసుధ ఫౌండేషన్ చెక్కును నడింపల్లి లక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజు రాష్ట్రవ్యాప్తంగా పేద వృద్ధులకు, అనారోగ్య బాధితులకు, ప్రభుత్వ పాఠశాలలకు, పేద విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహాన్ని కొనియాడారు. పాలకొల్లు, ఆచంట, నరసాపురం పరిసర ప్రాంతాల్లో వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేద వృద్ధుల గురించి సమాచారాన్ని సేకరించి వసుధ ఫౌండేషన్ తెలియజేసి ఫౌండేషన్ ద్వారా వారికి ఆర్థిక ప్రోత్సాహం అందేలా ఫౌండేషన్ కన్వీనర్ బుద్ధరాజు చేస్తున్న కృషిని కూడా డిటిడిసి బాబు ప్రశంసించారు. వసుధ ఫౌండేషన్ స్ఫూర్తితో ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా పేదలకు చేయూతనివ్వడంలో ముందుండాలని డిటిడిసి బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు, పెన్మత్స నాగరాజు , భూపతిరాజు సూర్పరాజు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ధ్యాన్యం కొనుగోలు చేయాలి.

# బస్తాకు 5కేజీలు ఇస్తేనే లోడు దించుకుంటాం.

**లేదంటే దిక్కున్న కాడ చెప్పుకో అంటూ రైతులపై మిల్లర్ల తీరు.**



**పోడూరు, మే 16,ప్రజాజ్యోతి న్యూస్.** తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు అన్నారు. పోడూరు మండలం వద్దిపర్రులో కౌలు రైతు సంఘం అధ్వర్యంలో శుక్రవారం ధాన్యం రాసుల వద్ద ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూకశాతం పేరుతో దోపిడీ అరికట్టాలని ధాన్యం కళ్ళాల వద్ద కౌలురైతుల ఆందోళన తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని గ్రామంలో ధాన్యం రాశుల వద్ద ఆందోళన చేశారు. పంట మాసూలు చేసి పది రోజులైనా ధాన్యం కొనుగోలు చేయకపోవడం దారుణమన్నారు. ఎం.టీ.యు 1153 రకం ముక్కపేరుతో ఆమిల్లర్లు ధాన్యం లోడు లు దింపుకోమంటున్నారని దీంతో వాహన దారులు వాహనాలు పెట్టే పరిస్థితి లేదని తెలిపారు. కౌలురైతులు కడిమి ఏసురాజు, మామిడిశెట్టి నాగరాజు మాట్లాడుతూ ధాన్యం మిల్లులకు తీసుకెళ్లాక తేమశాతం పేరుతో వేలాది రూపాయలు కట్టించుకుంటున్నారని, 1153 రకం ధాన్యం బస్తాకి 5 కేజీల ధాన్యం ఇస్తేనే దింపుకుంటామని లేపోతే నీ దిక్కన్న కాడ చెప్పుకోండని మిల్లర్లు రైతులను తూలనాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దీనికి తోడు రైతుభరోసా కేంద్రాల్లో ఒకరకం ధాన్యం వేరేగా నమోదు చేయడంతో మిల్లలకు వెళ్ళాక ఆ ధాన్యం అసలు దింపుకోమంటున్నారని తెలిపారన్నారు. మిల్లుల వద్ద ఉన్న కస్టోడిన్ అధికారులు కానీ,రైతుభరోసా, మండల వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రామాంజనేయులు మాట్లాడుతూ సమస్యపై పోడూరు మండల వ్యవసాయ అధికారికి ఫోన్ చేస్తే స్పందించలేదన్నారు. దీంతో మండల తహశీల్దార్ వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళి ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులను మోసం చేసే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. రైతులు,కౌలురైతులు శీలం నాగేశ్వరరావు, కదలి మోహన్ రావు,కడిమి వాసు, వడ్లపాటి కృపారావు,మరమళ్ళ సత్యనారాయణ, ఉండ్రు ఇస్రాయేలు,వడ్లపాటి ప్రసాద్, నంబూరి గుప్త తదితరులు ఉన్నారు.

# వైసిపి పార్టీ సమావేశమా ప్రజాప్రతినిధుల సమావేశమా..

**తెలుగుదేశం పార్టీ సర్పంచ్ లు ధ్వజం.**



మే 16 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. మండల కేంద్రమైన అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం నాడు జరిగిన సర్వ సభ సమావేశం ప్రజాప్రతినిధుల సమావేశం కాదని. అది వైసిపి పార్టీ సమావేశమని అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ సర్పంచులు జన్ని. అప్పారావు( బొర్రా పంచాయతీ సర్పంచ్ ) బిమలమ్మ.( బీం పోల్ సర్పంచ్ ) మరియు ఎంపీటీసీ సభ్యులు సమావేశం తీరుపై ధ్వజమెత్తి సమావేశం నుండి వైదొలిగి పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వైసీపీ పార్టీ సభ్యుల తీరుపై మండిపడ్డారు. ప్రజా ప్రతినిధుల సమావేశం అంటె ప్రజా సమస్యలు. అభివృద్ధి. అభివృద్ధి పనుల మంజూరు వంటి అంశాలను ప్రస్తావించాలి గాని సమస్యలపై సభ్యులు ప్రస్తావించకుండా తెలుగుదేశం పార్టీ సర్పంచుల వ్యక్తిగత అంశాలపై సభ్యులు మాట్లాడడం అప్పారావు. బిమలమ్మ . లు ఆవేదన వ్యక్తం చేశారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు అయిన అరకు వ్యాలీ నియోజకవర్గం వైసిపి పార్టీ ఎమ్మెల్యే మత్యలింగం వంటి ప్రతినిధి కూడా సభ్యులను వారించక పోవడం ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు మండల స్థాయి అధికారులు కూడా వైసీపీ పార్టీ నాయకులు చెప్పిందే విధంగా భావించి నడుచుకుంటున్నారు తప్ప తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల యొక్క వివరాలను ప్రస్తావించకుండా వహించడం విచారకరమని ఆవేదనవ్యక్తం చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు సమక్షన జరిగిన సమావేశం. సర్వసభ సమావేశం కాదని. ముమ్మాటికీ వైసీపీ పార్టీ సమావేశమని విమర్శించారు ఇటువంటి సమావేశాలు జరిగితే ప్రజలు చి కొడతారని వాపోయారు అనంతగిరి అధికార యంత్రాంగం వైసిపి ముసుగులో ఉందని సర్పంచులు తీవ్రమైన ఆరోపణ చేశారు

# టిడిపి నూతన గ్రామ కమిటీ మరియు సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం



**తాళ్లపూడిమండలం, మే 16, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి నామా శ్రీరాములు సమక్షంలో టీడీపీ నాయకులు నామా కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూఆంధ్రాషుగర్స్ ఎండి పెండ్యాల అచ్చిబాబు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అడుగుజాడలలో పార్టీని ముందుకు నడిపిస్తామని అన్నారుఈ కమిటీలో అన్ని కులాలకు వారికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు టీడీపీ గ్రామ అధ్యక్షులుగా తిరుమలశెట్టి. వీర వెంకట సత్యనారాయణ , ఉపాధ్యక్షులుగాయాండ్ర సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా అక్కాబత్తుల. లక్ష్మణ్ కుమార్ ను మరియు ఏడు మంది సభ్యులు ఎన్నుకోవడంజరిగిందన్నారునూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు మరియు ఈ కార్యక్రమంలో సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడకుండా సభ్యత్వం ఉన్నవారికి ఐదు లక్షల వరకు ప్రమాద భీమా ఇచ్చి ఆదుకునేలా పార్టీ జాతీయ అధ్యక్షులుముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, యువ నాయకుడు లోకేష్ గొప్ప ఆలోచనతోనిర్ణయంతీసుకోడం చాలా సంతోషమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు సిద్దన రాధాకృష్ణ, నామా. సురేంద్ర కుమార్ సుమారుగా 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇసుక ర్యాంప్ నిర్వాహకులకు సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసిన అధికారులు




**తాళ్లపూడిమండలం, మే 16, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి ఇసుక ర్యాంపుల నిర్వాహకులతో సమావేశం సమావేశం ఏర్పాటు చేసిన మండల ఇన్చార్జి తహసిల్దార్ మోహన భారతి, ఎస్సై టి. రామకృష్ణ. ఈ సందర్భంగా ఇంచార్జ్ తాసిల్దార్ మాట్లాడుతూ ఇసుక రవాణా చేసే సమయంలో లారీల పై నుండి రోడ్డుపై ఇసుక పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ఇసుక లారీకి టార్పలిన్ తప్పనిసరిగా ఉండాలని ఎస్సై. రామకృష్ణ అన్నారు. అంతేకాకుండా రోడ్డుపైన పడ్డ ఇసుకను ర్యాంపు నిర్వాహకులు శుభ్రపరిచేలా ఆదేశాలు జారీ చేశారు. ర్యాంపుల నుండి బయలుదేరిన లారీలు టార్పాలిన్ లేకుండా ఇసుక రవాణా చేస్తే జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు

## కేరళ ఎంపీ పి.సంతోష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్



**ప్రజా జ్యోతి తుగ్గలి** 2025 మే15-18 వరకు తిరుపతిలో జరుగుతున్న అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభలకు ముఖ్య అతిథిగా భారత కమ్యూనిస్ట్ పార్టీ కేరళ ఎంపీ పి.సంతోష్ కుమార్ హాజరయ్యారు.ఈ మహాసభలుకు వెళ్లిన ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దులదొడ్డి హనుమేష్ శుక్రవారం తిరుపతి ఏఐవైఎఫ్ మహాసభలలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలు పై చర్చించినట్లు హనుమేష్ తెలిపారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి పోడూరు మండలం కవిటంలో ఘటన



**పోడూరు, ప్రజాజ్యోతి, మే 16 :** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కవిటంలో గురువారం కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటుకు ఒక వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పోడూరు మండలం కవిటం గ్రామ శివారు ఉత్తర పేటకు చెందిన సన్నమండ సంసోను(52) పాడి రైతు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షంలో తడుస్తున్న పశువులను పాకలో కట్టేందుకు సంసోను ప్రయత్నిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఉన్నచోటనే హఠాత్తుగా పడిన పిడుగుపాటుకు గురైన సంసోను అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని భార్య అనంతలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును నమోదు చేసిన పోలీసులు పంచనామా నిర్వహించి పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తి చేయించి భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు .మృతునికి ఏకైక కుమారుడు జీవనోపాధి నిమిత్తం గల దేశంలో ఉన్నాడు. కుటుంబ సభ్యుల ద్వారా తండ్రి మరణ వార్త విని అంత్యక్రియలు నిర్వహించేందుకు గల్ఫ్ నుండి ప్రయాణమయ్యాడు. సంసోను అకాల మరణం అందర్నీ కంటితడ పెట్టించింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


## పైడితల్లమ్మ పండుగకు చేనేత వాడలో విశేష స్పందన

**- రూ. 1,00,116 విరాళం అందజేసిన కాకర్ల చెల్లమాంబ**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు పైడితల్లి అమ్మవారి పండుగకు మండల కేంద్రంలో గల చేనేత వాడలో విశేష స్పందన లభించింది. అమ్మవారి పండుగ నిర్వహణ కు పట్టణానికి చెందిన కాకర్ల చెల్లమాంబ ( వైస్ ఎంపీపీ ) రూ. 1,00,116 రూపాయలు విరాళంగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.జాడ వెంకటేష్ లక్ష్మీ ( స్టేషన్ మాష్టర్ ) రూ. 25 వేలు , ఏపి జెన్కో గురుగు బెల్లి రామచంద్ర రావు రూ. 25 వేలు ,కాలేపు అమ్మాయమ్మ ( శ్రీనివాస రావు ) రూ. 20 వేలు,మొగ ధాల మల్లిబాబు రూ. 20 వేలు ,వీరితో పాటు పలువురు దాతలు తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , మొగదాల రమణ రావు , రాంబిల్లి నాగరాజు , అనకాపల్లి శ్రీనివాసరావు , కోరుకొండ విజయ్ కుమార్ ,అనకాపల్లి శివ కుమార్ , కాలెపు శ్రీనివాస రావు( కె .వీ.ఆర్ ),గుడ్ల మోహన్ , ఆనెమ్ పాపారావు ,కాళేపు శ్రీనివాస రావు , గుంటుకు రాము , పాలి శెట్టి సూర్యం , దండా రవి , యర్రా సతీష్ , అనకాపల్లి గోవింద్ , మల్లిక భుజంగ రావు , రాయిపిల్లి రాంబాబు , గుడ్ల సాయి రాజు , గిడి జాల భాస్కర రావు , అనకాపల్లి చిన్న,కాకర్ల సాయి తదితర పండుగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## పాటిల్ ఈశ్వర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరైన టీడీపీ నేతలు.....



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోని పగిడిరాయి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పాటిల్ ఈశ్వర్ రెడ్డి కుమారుని వివాహము శుక్రవారం బళ్లారి పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తుగ్గలి మండల నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.వివాహ కార్యక్రమంలో మాజీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాతన మనోహర్ చౌదరి,బోడబండ పక్కిరప్ప ఆలయ కమిటీ చైర్మన్ అప్పా వేణు రాయల్,టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడ్,టీడీపీ మండల ఉపాధ్యక్షులు వెంకట రాముడు చౌదరి,ఏడవలి తిమ్మప్ప,రాంపురం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ నందు బుక్స్ పంపిణీ



**తాళ్లపూడి మండలం,మే16, ప్రజాజ్యోతి న్యూస్** శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ నందు తాళ్లపూడి మండల కెమిస్ట్రీ%డ% డ్రగ్గిస్ట్ లకు హెచ్, హెచ్ వన్, ఎన్ ఆర్ ఎక్స్ మందుల వినియోగం గురించి ది ఈస్ట్ గోదావరి డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పిండి గణపతి వివరించడం జరిగింది. శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ నందు ఇటువంటికార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు యాజమాన్యాన్ని డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ని ప్రోత్సహించినందుకు అభినందించారు. శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్యాజమాన్యం పెన్నాడ నర సింహమూర్తి మాట్లాడుతూ హాస్పిటల్ నందు ఈసీజీ టూడి ఎకో, డిజిటల్ ఎక్సరే, ఆధునిక ఐసీయూ ఆధునిక ఆపరేషన్ థియేటర్ సదుపాయం కలదని తెలియజేశారు. శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ నందు హాజరైన ప్రతి ఒక్క కెమిస్ట్రీ %డ% డ్రగ్గిస్ట్ లకు పిండి గణపతి చేతుల మీదుగా హెచ్ హెచ్ వన్, ఎన్ ఆర్ ఎక్స్ పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బాబురావు, ట్రెజరర్ గిరధర్, శ్రీనివాస స్మార్ట్ ఆస్పటల్ యాజమాన్యం, పెన్నాడ నరసింహమూర్తి, తాళ్లపూడి మండలం కెమిస్ట్ %డ% డ్రగ్గిస్ట్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ డెంగ్యూ దినోత్సవం....




**ప్రజా జ్యోతి పత్తికొండ** డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇంటితోపాటు పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని పత్తికొండ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత అన్నారు.జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో గురువారం పత్తికొండ ప్రభుత్వ హాస్పిటల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో, పరిసరాలల్లో ఉండే నీటి కుంటల్లో దోమ లార్వాలను గుర్తించి,వాటి తొలగించి శుభ్రపరచాలని ఆమె సూచించారు.నీటి నిల్వలపై మూతలు పెట్టడం ద్వారా డెంగ్యూ వ్యాధి నివారించవచ్చని పేర్కొన్నారు.ఇంటి ఆవరణలో పనికిరాని టైర్లు ,ప్లాస్టిక్ మూతలు, సీసాలు,కొబ్బరి చిప్పలు,లేకుండా చేసుకోవాలన్నారు.డెంగ్యూ వ్యాధి లక్షణాలు,నివారణ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండేలా ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి శుక్రవారం (డ్రై డే) పాటించాలని కోరారు.డెంగ్యూ లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ ని సంప్రదించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గంగా రత్నమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు బి.వరలక్ష్మి,కే.ప్రకాష్ రావు,హెల్త్ అసిస్టెంట్లు హనుమంత్ రెడ్డి,చాముండేశ్వరి,చైతన్య,శ్రీ కళ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖపై అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం మండిపాటు.



**మే.16 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్.శంకర్.** మండలంలో గిరిజన నేతర పంచాయితీలు అయినా భీంపోలు.గుమ్మ కోట ఎన్.ఆర్.పురం గరుగుబిల్లి.రొంపల్లి పంచాయతీలలో గల ప్రభుత్వ భూములు ఆక్రమించి భూ కబ్జాదారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుంటే అనంతగిరి మండల రెవెన్యూ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు.పంచాయతీలలో జరుగుతున్న భూ అక్రమాలపై స్వయంగా పర్యవేక్షించి.సమస్యలను రెవెన్యూ శాఖకు వివరించిన పట్టించుకోకపోవడంపై ఎమ్మెల్యే మత్స్య లింగం మండిపడ్డారు. 15.సంవత్సరాల క్రితం జారీచేసిన డి పట్టా వివరాలు.ఆ ప్రాంతంలో పనిచేసిన సిబ్బంది వివరాలు తక్షణం అందజేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వ భూములు. గిరిజనుల భూములు ఆక్రమించిన వ్యాపారులపై ఎస్సీ. ఎస్టీ. అట్రాసిటీ కేసులు తక్షణమే నమోదు చేయాలని అన్నారు. ఎమ్మెల్యేతో అనంతగిరి జెడ్పిటిసి సభ్యుడు డి.గంగరాజు ఉన్నారు.

## మునిసిపల్ రెవెన్యూ సిబ్బంది తో సమావేశం నిర్వహించిన కమిషనర్



**బద్వేల్ మే 16 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం నాడు మునిసిపల్ రెవెన్యూ సిబ్బంది తో మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి గారి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగినది. ఈ సందర్భంగా కమీషనర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపు ఇంటి పన్నులు లేని ఇళ్లకు తప్పని సరిగా ఇంటి పన్నులు వేయాలన్నారు. పన్నులు బకాయిలు దారుల నుండి తప్పని సరిగా పన్నులు వసూలు చేయాలన్నారు. సకాలంలో అన్నీ రకాల సర్వేలు పూర్తి చేయాలన్నారు. సిబ్బంది వార్డ్ లలో తిరుగుతూ ప్రజలకు అందుబాటు లో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో కమీషనర్ తో పాటు రెవెన్యూ ఆఫీసర్ గంగిరెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఖాజా హుస్సేన్, షఫీ మరియు అడ్మిన్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

## వేడంగి పాలెంలో ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ.

**పాల్గొన్న బిజెపి పాలకొల్లు నియోజకవర్గం కన్వీనర్ పద్మారావు.**



పాలకొల్లు. మే 16. . రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అదేశాల మేరకు పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ పనులలో పాల్గొన్న శ్రామికులకు తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి నాయకులచే మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్నది. ఈ కార్యక్రమం లో భాగంగా పోడూరు మండలం వేడంగి పాలెంలో శుక్రవారం పాలకొల్లు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు పాల్గొని టీడీపీ జనసేన నాయకులతో కలిసి ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగను పంపిణీ చేశారు. టీడీపీ జనసేన నాయకులు దూబా వెంకటేశ్వరరావు బాలం పురుషోత్తం యర్రంశెట్టి నర్సింహారావు లంకలపల్లి గంటయ్య పూతినీడి రంగారావు జక్కంపూడి జయరాం లంకలపల్లి రవీంద్ర ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు ఫీల్డ్ అసిస్టెంట్ హేమలత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తుగ్గలి ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ



**ప్రజా జ్యోతి తుగ్గలి** డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇంటితోపాటు పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చనని వైద్య సిబ్బంది అన్నారు.జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం తుగ్గలి ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో, పరిసరాలల్లో ఉండే నీటి కుంటల్లో దోమ లార్వాలను గుర్తించి,వాటి తొలగించి శుభ్రపరచాలని ఆమె సూచించారు.నీటి నిల్వలపై మూతలు పెట్టడం ద్వారా డెంగ్యూ వ్యాధి నివారించవచ్చని పేర్కొన్నారు.ఇంటి ఆవరణలో పనికిరాని టైర్లు ,ప్లాస్టిక్ మూతలు, సీసాలు,కొబ్బరి చిప్పలు,లేకుండా చేసుకోవాలన్నారు.డెంగ్యూ వ్యాధి లక్షణాలు,నివారణ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండేలా ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి శుక్రవారం (డ్రై డే) పాటించాలని కోరారు.డెంగ్యూ లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ ని సంప్రదించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతి, ఆరోగ్య పర్యవేక్షకులు నాగమ్మ,సచివాలయం ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామానికి సీసీ రోడ్డు

**రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** నియోజకవర్గంలో ఉన్న ప్రతీ గ్రామానికి సీసీ రోడ్డు అందించడమే తన ధ్యేయమని ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలం కొత్తకోట జంక్షన్లో ఏబి రోడ్డు నుంచి కొత్తకోట గ్రామానికి సిసి రోడ్డు, ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి రూ. 1.47 కోట్లతో ,ఏబి రోడ్డు నుంచి నక్కల పేట గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి సుమారు రూ. 62 లక్షలతో నిర్మించిన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఆముదాలవలస నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో అద్భుతమైన రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.శంకుస్థాపన చేసిన పనులు సత్వరమే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.రహదారులు లేని గ్రామాలకు విడతల వారీగా ప్రభుత్వ నిధులు వెచ్చించి రహదారి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకు వస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరు గట్ల విశ్వ ప్రసాద్ ,డిసిసిబి చైర్మెన్ శివాల సూర్యం , ఏ రాంబాబు ,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఈనెల 20న జరిగే సమ్మె వాయిదా.

పోడూరు కార్మికులకు అనుకూలంగా శ్రామిక విధానాలు అనేవి ఉండాలంటూ కార్మిక సంఘాలు సమ్మె ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈనెల 20న జరగవలసిన నిర్వహించాల్సిన సమ్మె ను ను జులై 9కి వాయిదా వేస్తున్నట్లు సంఘాలు తాజాగా ప్రకటించాయని సిపిఎం పోడూరు మండల. కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు, ఉద్యోగ భద్రత, కూలీలు, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పెన్షన్ రూ.9వేలకు పెంచాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని అయన అన్నారు.

# హత్య కేసులో 7 గురు నిందితులకు జీవిత ఖైదు



**బాపట్ల మే 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు గ్రామంలో 2023 సంవత్సరంలో జరిగిన హత్య కేసులో 7 గురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తు ఒంగోలు 3వ అదనపు జిల్లా సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు వెలువరించారు. వివరాలలోకి వెళితే చీరాల మండలం వాడరేవు గ్రామంకు చెందిన మృతుడు మోస సూరిబాబు 34 సం ప్రధాన ముద్దాయి పిక్కి సింహాద్రికి మూడు లక్షలు అప్పుగా ఇచ్చినాడు. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని పదేపదే అడుగుతున్నాడు. ముద్దాయి భార్య అయిన పిక్కి శాంతీ ల మధ్య అక్రమ సంబంధం ఉన్నదని పుకార్లు వచ్చాయి. ఈ విషయాలను మనసులో పెట్టుకున్న సింహాద్రి 43 సం పథకం పన్ని పిక్కి శాంతి 38 సం, బొంది డేవిడ్ రాజు రాజు 27 సం, పిక్కి రాజు 24 సం, పిక్కి ఆనంద్ 20 సం, పిక్కి సత్తమ్మ 65 సం, ఓరుపుల ఒరుపిల్లి మాణిక్యరావు 38 సం లతో పాటు చట్టంతో సంఘర్షణ కు గురవుతున్న అతని కుమార్తె, కుమారుడిలను కలుపుకొని సూరిబాబుని చంపడానికి పథకం వేసినాడు. పథకంలో భాగంగా సింహాద్రి కూతురును వివాహం చేసుకోమని నమ్మబలికినారు. నేరం జరిగే ఐదు రోజుల ముందు నుంచి ఇంటికి భోజనానికి రావలసిందిగా పిలవసాగాడు. 2023 అక్టోబర్ 10 న రాత్రి 8 గంటలకు సూరిబాబుకి ఫోన్ చేసి ఇంటికి భోజనానికి రావలసిందిగా కోరగా అప్పుడు అంగీకరించి ముద్దాయి ఇంటికి వెళ్ళినాడు. సూరిబాబు వస్తున్న సంగతి చెప్పడంతో ముందుగానే రాడ్లు, పైపులు, కర్రలతో సిద్ధంగా ఉన్న ముద్దాయిలు విచక్షణ రహితంగా అతడిపై దాడి చేసి హతమార్చారు. తన తమ్ముడు ఇంటిలో లేకపోవడంతో అనుమానం వచ్చి ఎలియమ్మ ముద్దాయి ఇంటికి వెళ్ళి చూడగా ముద్దాయిలందరు మృతుడు మోస సూరిబాబుని తీవ్రంగా కొట్టి గాయపరచి హత్యమార్చినారు. చోడుపిల్లి ఎలియమ్మ ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పి.జనార్ధన్ రావు కేసు నమోదు చేసినారు. అప్పటి చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు నేర స్థలాన్ని సందర్శించి ప్రత్యేక్ష సాక్షులను విచారించి భౌతిక సాక్ష్యధారాలను సేకరించి వేగవంతంగా దర్యాప్తు నిర్వహించి ముద్దాయిలు నేరం చేసినట్లు తగిన సాక్షాదారాలతో నిరూపించి 2023 అక్టోబర్ 15 న 7గురు ముద్దాయిలను అరెస్ట్ చేసినారు. చట్టంతో సంఘర్షణ పడుతున్న ఇద్దరు బాలలను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తును కొనసాగించిన అప్పటి ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ జి. సోమ శేఖర్ నిపుణుల నివేదికను పొందుపరిచి సంబంధిత న్యాయ స్థానంలో 2023 డిసెంబర్ 30 న చార్జ్ షీట్ ఫైల్ చేసినారు. ఒంగోలు 3వ అదనపు జిల్లా సెషన్స్ కోర్ట్ లో కేసు విచారణకు వచ్చినప్పటి నుండి బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్ పర్యవేక్షణలో చీరాల రూరల్ సీఐ పి.శేషగిరిరావు, కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ వి.శ్రీనివాసరావు కోర్టు కానిస్టేబుల్ షేక్.కరిముల్లా లు సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సరైన సమయంలో కోర్టుకు హాజరు పరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.వి.రామేశ్వర రెడ్డి కోర్టులో వాదోపవాదాలు వినిపించి నిందితులపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించారు. అతి కిరాతకంగా హత్య చేసిన నిందితులకు జీవిత ఖైదు, ప్రతి ఒక్కరికి రూ.2000/- నగదు జరిమానా విధిస్తూ 3 వ అదనపు జిల్లా సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి ఏ.పూర్ణిమ శుక్రవారం తీర్పు వెలువరించారు. నేరం చేసిన నిందితులకు న్యాయస్థానంలో కఠిన శిక్షలు విధించే విధంగా చర్యలు తీసుకున్నపుడే బాధితులకు న్యాయం చేకూరుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. నేరం చెయ్యాలి అనుకునే వారికి ఇటువంటి తీర్పులు వెలువడినప్పుడు భయం అనేది ఏర్పడుతుందన్నారు. నేరం జరిగిన 18 నెలలోనే నిందితులకు జీవిత ఖైదు పడేవిధంగా సమగ్ర దర్యాప్తు నిర్వహించిన పోలీస్ అధికారులను, ట్రయిల్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ, సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చిన చీరాల డిఎస్పీ మోయిన్, రూరల్ సీఐ శేషగిరి రావు, కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ వి.శ్రీనివాసరావు కోర్టు కానిస్టేబుల్ షేక్.కరిముల్లా, ప్రాసిక్యూషన్ తరపున సమర్ధవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామేశ్వర రెడ్డి లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పుణ్యగిరి గిరిజనులు ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా.




**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర** సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో శృంగవరపుకోట ఒకటవ వార్డుకు చెందిన రేగ పుణ్యగిరి గిరిజనులు ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు రు అనంతరం ఎంపీడీవో గారికి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 78 ఏళ్లు కావస్తున్న అటవీ ప్రాంతాల్లో నివాసముంటున్న గిరి పుత్రులకు స్వతంత్రం నేటికీ రాలేదు వీళ్ళు నివాస ప్రాంతాలకు రోడ్లు ఉండవు, త్రాగు నీరు సౌకర్యం ఉండదు పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యం ఉండదు కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలుఉండవుఉన్నపాఠశాలలకు సక్రమంగా ఉపాధ్యాయులు వెళ్లారుపూర్తిస్థాయిలోవైద్యసౌకర్యాలు ఉండవు మైదాన ప్రాంతాలకు వైద్యం నిమిత్తం డోలిమో తలే వీరికి అంబులెన్స్ లు ఈ దుస్థితి నుండి అమాయక గిరిజనులను కాపాడండి అందరికీమెరుగైన వసతులుకల్పించండి పాలకులారా ప్రస్తుతంశృంగవరపుకో మండల పరిధిలో దారపర్తి పంచాయతీ పరిధిలో మరియు ఎస్ కోటపంచాయతీపరిధిలోరేగపుణ్యగిరి ప్రాంతాల్లో ఆగిన రోడ్డు పనులు పూర్తి చేయాలి గిరిజన ప్రజలను చూపించి.ఎస్.కోట.పుణ్యగిరిదేవస్థానం వరకు రోడ్డుపనులుమాత్రమే చేయించారు గుడిఅభివృద్ధిపై ఉన్న శ్రద్ధ పాలకులకు ఓటు వేసిన గిరిజన ప్రజలపై ఎందుకు లేదని ప్రశ్ని స్తున్నారు ఇదే కాదు వేపాడ మండలం మారిక గిరిజన గ్రామానికి రోడ్డు శాంక్షన్ అయ్యింది పనులు కూడా పూర్తి దశకు దగ్గరలో ఉంది రోడ్డు ఏమో గిరిజనుల కోసం అని చెబుతూ ఆ ప్రాంతానికి ఆదాని హైడ్రో పవర్ ప్లాంట్ కోసం వేస్తున్న రోడ్డు అది ఇప్పుడు ఆ ప్రాంత గి రిజనులను మైదాన ప్రాంతానికి పోవాలనిపాలకప్రభుత్వంలుచెబుతున్నాయి అమాయక గిరిజనులు మోసం చేస్తే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని ఆపిన రోడ్డు పనులు ర్యాలీ లేకుంటే ఈనెల 30 తర్వాత ఈ ప్రాంత గిరిజన ప్రజానీకాన్ని ఐక్యంచేసిప్రభుత్వంఅవలంబిస్తున్న మార్గపురం వ్యతిరేకంగా ఎంపీడీవో కార్యాలయం యం వంట వార్పు చేసుకుంటూ ఆందోళన చేపడతాం అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు చెలికాని ముత్యాలు సిదర అర్జున్.గేమ్మెల సన్యాసిరావు. రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ



**జగిత్యాల :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖలో ఒకే రోజు తో మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు.టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నీరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని,సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయు లు కీలకమని అన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాములు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జాతర జరుపుకోవాలి రూరల్ సీఐ నాగభూషణ్



**బద్వేల్ మే 16 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం గొడుగునూరు గ్రామం నందు ఈ నెల 18వ తేదీ జరగబోయే పోలేరమ్మ జాతర సందర్భంగా బద్వేల్ రూరల్ సిఐ నాగభూషణ్ ఎస్ఐ శ్రీకాంత్ గారు గొడుగునూరు గ్రామం నందు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా విభేదాలన్నీ పక్కనపెట్టి కలిసికట్టుగా జాతర జరుపుకోవాలని, శాంతి భద్రతల సమస్య రాకుండా చూసుకోవాలని గ్రామ పెద్దలకు ప్రజలకు సూచించారు.

## డ్రోన్ల నిఘానేత్రంలో జిల్లా ...



**బాపట్ల మే 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పోలీస్ శాఖలో సాంకేతికతను వినియోగించుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు డ్రోన్లు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సులువుగా కట్టడి చేసేందుకు ఉపయోగపడే అత్యాధునిక డీజే ఐ. ఎయిర్ 3ఎస్ డ్రోన్ లను దాతలు శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమక్షంలో మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు స్టేషన్ ల పోలీస్ అధికారులకు అందజేసినారు. మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సభ్యులు కలిసి మార్టూరు పోలీస్ స్టేషన్ కు డ్రోన్ ను బహుకరించారు. దానిని ఎస్పీ చేతుల మీదుగా మార్టూరు సిఐ శేషగిరిరావు అందుకున్నారు. బల్లికురవ మండలానికి చెందిన సూర్య డైరీ ప్రొప్రైటర్ ఇప్పర్ల అంజిరెడ్డి, సంతమాగులూరు మండలానికి చెందిన గడిపర్తి రామకృష్ణ లు బల్లికురవ సంతమాగులూరు స్టేషన్లకు డ్రోన్ లను బహుకరించారు వాటిని ఎస్పీ చేతుల మీదుగా సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు లు అందుకున్నారు. డ్రోన్లను బహుకరించిన దాతలను జిల్లా ఎస్పీ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు డ్రోన్ లు ఎంతగానో దోహదపడతాయన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత పాత్ర కీలకమన్నారు. పోలీసు సిబ్బంది వెళ్లలేని ప్రాంతాల్లోనూ డ్రోన్ ల సాయంతో నిఘా పెట్టడం ద్వారా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి తక్షణం ఆ ప్రదేశాలకు చేరుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రదేశాలను డ్రోన్ ల ద్వారా త్వరగా గుర్తించడం ద్వారా వేగవంతంగా సహాయక చర్యలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించవచ్చునన్నారు. వీఐపీ ల బందోబస్తులలో, తిరునాళ్ళలు, ర్యాలీలు, ఊరేగింపులు జరిగే సమయాలలో డ్రోన్లను వినియోగించుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించవచ్చునన్నారు. జిల్లా పోలీస్ శాఖ సాంకేతికను అందిపుచ్చుకొని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహద పడే డ్రోన్ లను దాతలు బహుకరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, మార్టూరు ఇన్స్పెక్టర్ శేషగిరి రావు, సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు, ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, దాతలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలో త్రివర్ణ పతాకం రెపరెపలు...




**బాపట్ల మే 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పెహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడికి బదులుగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం బాపట్లలో ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ చిల్‌రోడ్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది అనంతరం అగ్నివీర్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలతో నాయకులు అధికారులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ గ్లోరియా మాట్లాడుతూ, మన దేశ భద్రత కోసం ఆపరేషన్ సిందూర్ తో భారత సైన్యం జరిపిన పోరాటం మన దేశానికి విజయం చేకూర్చిందని తెలిపారు దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాన్ని స్మరించుకోవాల్సిన సమయం ఇది అని చెప్పారు మన సైనికులు జరిపిన పోరాటం దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆర్డిఓ తెలియజేశారు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, మన దేశంలో చిచ్చులు పెట్టాలనుకునే శక్తులకు భారత్ తగిన గుణపాఠం చెబుతుంది. ఈసారి పాక్ మ్యాప్‌లో ఉండకపోవచ్చు ఇది భారతీయుల సంకల్ప శక్తి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, మాజీ సైనికుల సంఘం రాష్ట్రాధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, తాసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గోలపాల శ్రీనివాసరావు, బాపట్ల పట్టణం సీఐ రాంబాబు సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ మాజీ సైనికులు, పలువురు సీనియర్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## సెన్సెక్స్ 1200 పాయింట్ల వృద్ధి



కొనుగోళ్ల మద్దతుతో దలాల్ స్ట్రీట్ భారీ లాభాల్లో సాగింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో గురువారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత ర్యాలీ చేశాయి. దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుదలకు తోడు వడ్డీ రేట్లు తగ్గొచ్చనే అంచనాల నేపథ్యంలో సూచీలు రాణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1200 పాయింట్లు లేదా 1.48 శాతం పెరిగి 82,530కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 395 పాయింట్లు లేదా 1.60 శాతం లాభంతో 25,062 వద్ద ముగిసింది. నిఫ్టీ ఫైనాన్సియల్ 1.3 శాతం, ఆటో 1.9 శాతం, ఐటి 1.2 శాతం, మెటల్ 1.7 శాతం చొప్పున లాభపడ్డాయి. స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.7 శాతం చొప్పున రాణించాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.5.05 లక్షల కోట్లు పెరిగి రూ.439.94 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

## ట్రంప్‌తో ముకేష్ అంబానీ భేటీ



రిలయన్స్ ఇండిస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ట్రంప్ కోసం ఎమిర్ ఆఫ్ ఖతార్ దోహాలో ప్రభుత్వ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ముకేష్ అంబానీ హాజరయ్యారు. ట్రంప్ ఎన్నికైన తర్వాత ఇది రెండో సారి భేటీ. ఈ ఏడాది జనవరిలోనూ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో 100 మందికి ఇచ్చిన ప్రత్యేక విందులో నీతా అంబానీ, ముకేశ్ అంబానీ పాల్గొన్నారు. రష్యా నుంచి ముడిచమురును రిలయన్స్ దిగుమతి చేసుకొని, పెట్రోలు వంటి ఇంధనాలు తయారుచేసి వాటిని అమెరికాకు విక్రయిస్తోంది. గూగుల్, మెటా వంటి అమెరికా దిగ్గజాలకు రిలయన్స్ జియోలో వాటాలున్నాయి. ఖతార్‌తోనూ రిలయన్స్‌కు వ్యాపార సంబంధాలున్నాయి. ఈ క్రమంలో ట్రంప్‌తో ముకేష్ అంబానీ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.

## బడ్జెట్ కార్ల సెగ్మెంట్‌లో పోటాపోటీ..

# ది బెస్ట్ కారు ఏదంటే?

భారతదేశంలో జనాభాపరంగా ముందు వరుసలో ఉంటుంది. ఈ జనాభాలో కూడా మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి కుటుంబాలకు సొంత కారు అనేది ఓ కల. కాబట్టి ఇలాంటి మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునేందుకు అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీలు అయిన టాటా మోటర్స్, మారుతీ సుజుకీ కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేశాయి. ముఖ్యంగా టాటా టియాగోతో మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ పోటీ పడుతుంది. టాటా టియాగో బేస్ వేరియంట్ ధర రూ.5.70 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ బేస్ వేరియంట్ ధర రూ.6.60 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. అయితే టాటా టియాగో, మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ రెండూ అధునాతన ఫీచర్లతో అందుబాటులో ఉన్నాయి. టాటా టియాగోలో 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఇతర ఫీచర్లు ఉన్నాయి. అయితే వ్యాగన్ ఆర్‌లో సెమీ-డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 8 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ప్రయాణికుల భద్రత విషయానికి వస్తే టాటా మోటార్స్ టియాగో కారులో ముందు భాగంలో ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్, ఈఎస్‌సీ, ట్రాక్షన్ కంట్రోల్, ఇతర భద్రతా లక్షణాలతో ఆకట్టుకుంటుంది. ఈ కారు గ్లోబల్ ఎన్‌సీఏపీలో ఫోర్ స్టార్ భద్రతా రేటింగ్‌ను సాధించింది. మరోవైపు మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ ఇటీవల ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణిక లక్షణంగా అప్ డేట్ చేసింది. అలాగే ట్రాక్షన్ కంట్రోల్, ఏబీఎస్, ఈఎస్‌సీ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. టాటా టియాగోలో 1.2 ఎల్



ఇన్‌లైన్ త్రీ-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. అందువల్ల 82 బీహెచ్‌పీ శక్తిని 113 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు ఫైవ్-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తుంది. అలాగే ఈ కారు ఇంజన్ సీఎన్‌జీ ఎంపికతో కూడా అందుబాటులో ఉంది. మరోవైపు వ్యాగన్ ఆర్ కొనుగోలుదారులు 1.0 ఎల్ ఇన్లైన్ మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ లేదా 1.2 ఎల్ ఇన్లైన్ నాలుగు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ నుంచి నచ్చినదాన్ని ఎంచుకోవచ్చు. రెండు ఇంజన్లు 5-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తాయి. అయితే సీఎన్‌జీ ఎంపిక మాత్రం 1.0 ఎల్ ఇంజిన్‌తో మాత్రమే అందుబాటులో ఉంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్, టాటా టియాగో రెండూ భారతీయ కొనుగోలుదారుల ప్రసిద్ధ ఎంపికలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే కొనుగోలుదారులు మరింత భద్రత, మెరుగైన ఫీచర్లను కోరుకుంటే టాటా టియాగోను పరిగణించడం ఉత్తమమని పేర్కొంటున్నారు. ప్రాధాన్యత విశ్వసనీయత, ఇంజిన్ మెరుగుదల, ఇంధన సామర్థ్యం గురించి కారును కొనుగోలు చేసే వారైతే మారుతి సుజుకి వ్యాగన్ ఆర్‌ను ఎంచుకోవచ్చని పేర్కొంటున్నారు.

# సాలరీ అకౌంట్‌తో ప్రయోజనాలు..

సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమౌంట్‌ను పొందవచ్చు. చాలా మందికి బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. అయితే కొన్ని ఖాతాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. కానీ చాలా మందికి తెలియవు. బ్యాంకు అందించే వివిధ రకాల ఖాతాలు ఉన్నాయి. వీటిలో కరెంట్ ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతా, సేవింగ్స్ ఖాతా మొదలైనవి ఉన్నాయి. సాధారణంగా చాలా మందికి పొదుపు ఖాతాల ఉంటాయి. మీరు ఆ అకౌంట్‌ను సాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు. ఇదిలా ఉండగా, సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు. ఆ ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. దీనివల్ల ప్రజలు సాలరీ అకౌంట్‌ను నిర్వహించడానికి భయపడుతుంటారు. సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు.



అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమౌంట్‌ను పొందవచ్చు. ఓవర్‌డ్రాఫ్ట్ సద్వినియోగం చేసుకున్న తర్వాత అత్యవసర పరిస్థితుల్లో మీరు డబ్బు అప్పుగా తీసుకోవాల్సిన అవసరం ఉండదు లేదా క్రెడిట్ కార్డును ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం ఉండదు. చాలా బ్యాంకులు సాలరీ అకౌంట్‌లకు బీమా కవరేజీని కూడా అందిస్తున్నాయి. మీరు దీని కింద ఆరోగ్య బీమా తీసుకుంటే ఆకస్మిక వైద్య ఖర్చుల గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆరోగ్య బీమా వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. నేటి కాలంలో వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. ఈలోగా బీమా మాత్రమే ఉపయోగపడుతుంది. అయితే, దీని కోసం మీరు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మీ వేతనం అంత కాకపోతే ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను కూడా అందిస్తుంది. ఇది ఆయుష్మాన్ యోజన ద్వారా లభిస్తుంది. అయితే, ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి ఒక జీతం నిర్ణయించింది.

# స్పోర్ట్స్

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు గుడ్ న్యూస్..

# స్టార్ ప్లేయర్ రాకకు లైన్ క్లియర్!

ఐపీఎల్ 2025 పునఃప్రారం వేళ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓ గుడ్ న్యూస్ అందింది. ఐపీఎల్ మిగిలిన మ్యాచ్‌లో ఆడేందుకు ముస్తఫిజుర్ రెహ్మాన్‌కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. అతడు శనివారం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చేరనున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. కాగా ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ వారం రోజులు వాయిదా పడడంతో చాలా మంది ఫారన్ ప్లేయర్లు తమ స్వదేశానికి వెళ్లిపోయారు. అయితే ఐపీఎల్ రీ స్టార్ట్ అవుతుండడంతో కొంతమంది తిరిగి భారత్‌కు రావడానికి సిద్ధపడితే, మరి కొంతమంది నిరాకరించారు. అందులో ఒకరు ఆస్ట్రేలియా యువ సంచలనం జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్. ఐపీఎల్ 16వ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు తన అందుబాటులో ఉండడని మెక్‌గర్క్ ఢిల్లీ ఫ్రాంచైజీకి తెలియజేశాడు. ఈ క్రమంలో మెక్‌గర్క్ స్థానంలో బంగ్లాపేసర్ ముస్తఫిజుర్ రెహ్మాన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ తీసుకుంది. అయితే ఇక్కడే అస్సలు ట్విస్ట్ చోటు చేసుకుంది. ముస్తఫిజుర్‌తో ఢిల్లీ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికి అతడు యూఏఈతో టీ20 సిరీస్ ఆడేందుకు దుబాయ్‌కు పయనమయ్యాడు. యాదృచ్ఛికంగా యూఏఈ-బంగ్లా సిరీస్ కూడా మే 17 నుంచి ప్రారంభం కానుంది. దీంతో అతడు తిరిగి భారత్‌కు వస్తాడా లేదా అన్న సందిగ్ధం నెలకొంది. ఎట్టకేలకు బంగ్లా క్రికెట్



బోర్డు అతడికి ఎన్‌వోసీ మంజూరు చేయడంతో ఢిల్లీ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఈ ఏడాది సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ ప్లేయర్లు మిచెల్ స్టార్క్, ఫాఫ్ డుప్లెసిస్ సైతం దూరమయ్యారు. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ మూడు మ్యాచ్‌లలోనూ ఢిల్లీ విజయం సాధిస్తే ఎటువంటి సమీకరణాలు అవసరం లేకుండా ప్లే ఆఫ్స్‌కు ఆర్హత సాధిస్తోంది.

## నేను కోచ్‌గా ఉండుంటే..

## రోహిత్‌కు అలా జరిగేది కాదు: రవిశాస్త్రి



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇటీవలే తన 12 ఏళ్ల టెస్టు కెరీర్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ తన రిటైర్మెంట్‌కు ముందు టెస్టు క్రికెట్‌లో కెప్టెన్‌గా, ఆటగాడిగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నాడు. న్యూజిలాండ్ చేతిలో భారత్ తొలిసారి టెస్టు సిరీస్ క్లీన్ స్వీప్ కావడం, ఆస్ట్రేలియాతో బీజీటీలో చిత్తుగా ఓడి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూరం కావడం వంటివి రోహిత్‌ను మానసికంగా దెబ్బతీశాయనే చెప్పుకోవాలి. రోహిత్ తన కెరీర్‌లో చివరి టెస్టు మ్యాచ్ మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాపై ఆడాడు. ఆ తర్వాత బీజీటీలోని ఆఖరి మ్యాచ్ నుంచి హిట్ మ్యాన్ స్వచ్ఛందంగా తానంతట తనే తప్పుకున్నాడు. దీంతో కనీసం ఫేర్‌వెల్ మ్యాచ్ లేకుండానే రోహిత్ తన కెరీర్‌ను ముగించాడు. ఈ క్రమంలో భారత మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తను కోచ్‌గా ఉండుంటే, సిడ్నీ టెస్టులో రోహిత్ ఆడేవాడని రవిశాస్త్రి వెల్లడించాడు. "ఐపీఎల్-2025 సీజన్ టాస్ సమయంలో రోహిత్ శర్మ ప్రాక్టీస్ చేస్తుండగా చాలాసార్లు చూశాను. కానీ ఆ సమయంలో అతడితో మాట్లాడటానికి తగినంత సమయం దొరకలేదు. ఓసారి మాత్రం అతడి దగ్గరకు వెళ్లి భుజంపై చేయి వేసి మాట్లాడాను. నేను కోచ్‌గా ఉండుంటే సిడ్నీ టెస్టు(బీజీటీలో ఆఖరి టెస్టు)లో ఆడకుండా ఉండేవాడివి కాదు అని చెప్పా. సిరీస్ అప్పటికి ఇంకా ముగియలేదు కాబట్టి కచ్చితంగా మిమ్మల్ని ఆడించేవాడిని. ఎందుకంటే 2-1తో ప్రత్యర్థి జట్టు ముందుంజలో ఉన్నా, నేను వెనకడుగు వేసే వ్యక్తిని కాదు. ఆఖరి టెస్టు మ్యాచ్ 30-40 పరుగుల తేడాతో సాగింది. సిడ్నీ పిచ్ చాలా ట్రిక్కీగా ఉంది. రోహిత్ ఫామ్‌లో ఉన్న లేకపోయానా జట్టులో కచ్చితంగా ఉండాల్సిందే. ఎందుకంటే అతడు మ్యాచ్ విన్నర్. సరిగ్గా ఇదే విషయం రోహిత్ కూడా చెప్పాను. ఒకవేళ రోహిత్ ఆ మ్యాచ్‌లో ఆడి అక్కడ పరిస్థితులకు తగ్గట్టు జట్టును నడిపించి ఉంటే సిరీస్ సమమయ్యేది. అయితే ప్రతీ కోచ్‌కు వేర్వేరు స్టైల్స్ ఉంటాయి.

## ఐపీఎల్ ఛాన్స్ మిస్..

## కౌంటీల్లో ఇంగ్లండ్ వెటరన్..!



ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆడే అవకాశం కోల్పోయిన ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ అండర్సన్ మళ్లీ మైదానంలోకి దిగనున్నాడు. కౌంటీల్లో ఆడేందుకు అంగీకరించిన అండర్సన్ ల్యాంక్‌షైర్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. వీడ్కోలు తర్వాత అతడు ఆడబోతున్న తొలి మ్యాచ్ ఇదే. దాంతో, మరోసారి ఈ లెజెండరీ పేసర్ బౌలింగ్ చూసేందుకు అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న ల్యాంక్‌షైర్ 42 ఏళ్ల అండర్సన్‌పై భారీ అంచనాలే పెట్టుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో మేటి ఆటగాళ్లను తన స్వింగ్‌తో బెంబేలెత్తించిన ఈ మాజీ పేసర్.. ఇప్పుడు కౌంటీల్లో చెలరేగిపోయేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్ డివిజన్ 2 మ్యాచ్ కోసం అండర్సన్‌ను తీసుకుంది ల్యాంక్‌షైర్. ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో మే 16, శుక్రవారం డెర్బీషైర్ జట్టుతో జరిగే మ్యాచ్‌లో జిమ్మీ బరిలోకి దిగనున్నాడు. నిరుడు జూలైలో రిటైర్మెంట్ ప్రకటించిన అండర్సన్.. ఆ తర్వాత ఇంగ్లండ్ పురుషుల జట్టు బౌలింగ్ కన్సల్టెంట్‌గా సేవలందించాడు. తన సుదీర్ఘ కెరియర్‌లో 188 టెస్టులు ఆడిన ఈ పేసర్.. 704 వికెట్లతో చరిత్ర సృష్టించాడు. మూడుసార్లు 10 వికెట్లు.. 32 పర్యాయాలు ఐదు వికెట్ల ప్రదర్శనతో ఔరా అనిపించాడీ పేస్ గన్. వయసు పెరుగుతున్నా కొద్దీ రాటుదేలిన అండర్సన్.. లార్డ్స్‌లో అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఇక్కడ ఆడిన 29 టెస్టుల్లో 123 వికెట్లు పడగొట్టాడు. రిటైర్మెంట్ తర్వాత జిమ్మీ ఐపీఎల్ 18వ సీజన్ మెగా వేలంలో పాల్గొన్నాడు. రూ.2 కోట్ల కనీస ధరకు పేరు నమోదు చేసుకున్న ఈ పేస్ దిగ్గజంను ఏ ఫ్రాంచైజీ కొనేందుకు ఆసక్తి చూపలేదు. ల్యాంక్‌షైర్ స్క్వాడ్ : మార్కస్ హ్యారిస్(కెప్టెన్), జేమ్స్ అండర్సన్, టామ్ బెయిలీ, జార్జ్ బాల్డర్సన్, జార్జ్ బెల్, జోష్ బొహన్నన్, టామ్ హర్ట్లే, మ్యాటీ హర్స్ట్, కీటన్ జెన్నింగ్స్, మైఖేల్ జోన్స్, అండర్సన్ ఫిలిప్, ఓలీ సట్టన్, ల్యూక్ వెల్లస్, విల్ విలియమ్స్.




## ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న హాలీవుడ్ మూవీ

హాలీవుడ్ హర్రర్ ఫిల్మ్ ఫ్రాంచైజీ 'ఫైనల్ డెస్టినేషన్' నుంచి వచ్చిన తాజా చిత్రం 'బ్లడ్‌లైన్స్' ఇండియాలో విడుదలైన మొదటి రోజే భారీ వసూళ్లను రాబడుతుంది. మే 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలిరోజు ఏకంగా రూ. 5.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. దీంతో ఇండియాలో హాలీవుడ్ హర్రర్ సినిమాల్లో అత్యధిక ఓపెనింగ్ డే కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో ఇది నాలుగో స్థానంలో నిలిచింది. ఈ లిస్టులో 'ది కాంజురింగ్' సిరీస్ సినిమాలు టాప్-3లో ఉన్నాయి. 'ది నన్' చిత్రం రూ. 10.80 కోట్లతో మొదటి స్థానంలో ఉండగా, 'ది కాంజురింగ్ 2' రూ. 7 కోట్లు, 'అన్నాబెల్లే: క్రియేషన్' రూ. 6 కోట్లతో ఆ తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇండియాలో 'ఫైనల్ డెస్టినేషన్' సిరీస్‌కు మంచి క్రేజ్ ఉన్నప్పటికీ, గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. 2011లో విడుదలైన 'ఫైనల్ డెస్టినేషన్ 5' ఇండియాలో కేవలం రూ. 7.65 కోట్లు మాత్రమే వసూలు చేసింది. అయితే 'బ్లడ్‌లైన్స్' విడుదలైన రెండు రోజుల్లోనే ఈ ఫ్రాంచైజీలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలవనుందని ట్రేడ్ అనలిస్టులు భావిస్తున్నారు. మొదటి రోజు నుంచే పాజిటివ్ రివ్యూలు రావడంతో ఈ సినిమా రాబోయే రోజుల్లో మరింత మంచి కలెక్షన్లు సాధిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే మే 17న విడుదల కానున్న టామ్ క్రూజ్ నటించిన భారీ చిత్రం 'మిషన్: ఇంపాజిబుల్ %-% డెడ్ రెకనింగ్' నుంచి దీనికి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రానికి ఆడమ్ స్టెయిన్ %ుడ% జాక్ లిపోవ్స్కీ సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. బుసిక్ %ుడ% లోరి ఎవాన్స్ టేలర్ స్క్రీన్ ప్లే అందించారు. కైట్లిన్ శాంటా జువానా, టెయో బ్రియోన్స్, రిచర్డ్ హార్మన్, ఓవెన్ పాట్రిక్ జాయ్నర్, అన్నా లోరే ముఖ్య పాత్రల్లో నటించారు.

### హిట్ జోడీ మళ్లీ కలుస్తోంది..

## షారుఖ్ ఖాన్ 'కింగ్'లో రాణీ ముఖర్జీ



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్, అందాల నటి రాణీ ముఖర్జీ మరోసారి వెండితెరపై కలిసి సందడి చేయనున్నారు. పఠాన్ సినిమాతో షారుఖ్‌కి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మరోసారి షారుఖ్‌తో కలిసి ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. కింగ్ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం మే 20 నుంచి షూటింగ్ ప్రారంభించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్‌లో షారుఖ్‌కి జోడిగా రాణీ ముఖర్జీ నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరూ కలిసి 'కుచ్ కుచ్ హెూతా హై', 'కభీ ఖుషీ కభీ గమ్', 'కభీ అల్విదా నా కెహనా ' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి మెప్పించారు. వీరిద్దరూ మళ్లీ కలిసి నటిస్తుండటంతో అభిమానులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఈ సినిమాలో రాణీ ముఖర్జీ షారుఖ్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ తల్లి పాత్రను పోషించనున్నారు. ఈ పాత్ర సినిమా కథలో ఒక కీలకమైన మలుపు తిప్పుతుందని తెలుస్తోంది. 'కింగ్' సినిమాలో షారుఖ్ ఖాన్ ఒక కిల్లర్ పాత్రలో కనిపించనుండగా, ప్రముఖ నటుడు అభిషేక్ బచ్చన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. వీరితో పాటు దీపికా పదుకొనే, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, సుహానా ఖాన్, అర్షద్ వార్సీ, అభయ్ వర్మ వంటి భారీ తారాగణం కూడా ఈ చిత్రంలో భాగం కానున్నారు. ముంబైలో మే 20 నుంచి ప్రారంభమయ్యే మొదటి షెడ్యూల్ అనంతరం, యూరప్‌లో ఒక భారీ అంతర్జాతీయ షెడ్యూల్‌ను కూడా ప్లాన్ చేస్తున్నారు. 'కింగ్' చిత్రం 2026 అక్టోబర్ మరియు డిసెంబర్ మధ్య విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ క్రేజీ కాంబినేషన్‌ను మళ్లీ చూడటానికి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## 'కన్నప్ప' కామిక్ మూడో ఎపిసోడ్ రిలీజ్!

మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటించగా, ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్‌లు, పాటలు పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. యూఎస్‌లో విష్ణు మంచు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక కన్నప్ప కథను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో కామిక్ బుక్స్ రూపంలోకి విష్ణు మంచు తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు అఖండ స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది. ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఈ విజువల్స్, వీడియో అందరినీ అబ్బుర పరిచేలా ఉంది. ఇంతకు మించి అనేలా సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని టీం చెబుతోంది. విజువల్ ఎఫెక్ట్స్‌లో జాప్యం వల్లే ఈ మూవీని జూన్ 27కి వ్యూహాత్మకంగా మార్చారు.





## ప్రెగ్నెన్సీతో లావణ్య త్రిపాఠి.. మెగా హీరో కొత్త అవతారం చూశారా?

మెగా హీరో వరుణ్ తేజ్ ఇటీవలే అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. తాను త్వరలోనే తండ్రిగా ప్రమోట్ కాబోతున్నట్లు ప్రకటించారు. తన భార్య లావణ్య త్రిపాఠితో కలిసి ఈ శుభవార్తను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ఇక తన భార్య ప్రస్తుతం ప్రెగ్నెన్సీ ధరించడంతో మెగా హీరో కొత్త అవతారం ఎత్తాడు. తన ముద్దుల సతీమణి కోసం చెఫ్‌గా మారిపోయారు. స్వయంగా తానే పిజ్జా తయారు చేసి తన భార్యకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు మెగా హీరో. వరుణ్ తేజ్ పిజ్జా తయారు చేస్తోన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. 2023లో వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. త్వరలోనే ఈ జంట మొదటి బిడ్డను తమ జీవితంలోకి ఆహ్వానించనున్నారు. 2017లో వరుణ్, లావణ్యల మధ్య ఏర్పడిన స్నేహం ప్రేమగా మారింది.వీరిద్దరు కలిసి 'మిస్టర్' అనే సినిమాలో తొలిసారి నటించారు. ఆ సమయంలోనే వీరికి పరిచయం ఏర్పడింది. చివరికీ వీరిద్దరి ప్రేమ సక్సెస్ కావడంతో కుటుంబ సభ్యుల ఏడడుగుల బంధంలోకి ?అడుగుపెట్టారు. వరుణ్, లావణ్యల పెళ్లి ఇటలీలో జరగగా.. హైదరాబాద్‌లో రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే వరుణ్ తేజ్ ప్రస్తుతం మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో నటిస్తున్నారు. మెగా కోడలు లావణ్య త్రిపాఠి సైతం సతీ లీలావతి అనే సినిమాలో కనిపించనుంది. వరుణ్‌తేజ్‌తో పెళ్లి తర్వాత మెగా కోడలిగా లావణ్య త్రిపాఠి నటిస్తోన్న మొదటి చిత్రం కావడం విశేషం.

## బిగ్ బాస్ తర్వాత ఓనో కంట్రోల్.. అలా మాట్లాడేలా చేశారు



'బిగ్ బాస్ తర్వాత నాకు చాలా మైనస్ అయింది. ప్లస్ కూడా అయింది. ముఖ్యంగా మైనస్ గురించి చెప్పుకొంటే.. ఆ టైంలో నాకు విపరీతంగా బలుపు పెరిగింది. ఓవర్ కాన్ఫిడెన్స్ ఎక్కువైపోయింది. అస్సలు కంట్రోల్ లో లేను. కొన్ని మాటలు నోరు జారాను. నా ఫ్రెండ్సే.. నన్ను అలా మాట్లాడేలా చేశారు. ఏందన్నా నువ్వు కానియ్ అనేవారు. అప్పట్లో నా ముందు ఎవరైనా మైక్ పెడితే నోటికొచ్చింది మాట్లాడేవాడిని. కప్పుది ఏముంది చేయించుకుందాం లాంటి అతి మాటలు మాట్లాడేవాడిని. దీనంతటికీ పక్క వాళ్ల ప్రభావమే కారణం' 'జీరోగా బిగ్ బాస్ షోకి వెళ్లాను. బయటకు వచ్చిన తర్వాత క్రేజ్ చూసేసరికి బలుపు పెరిగిపోయింది. కానీ నేను కావాలని నోరు జారలేదు. 'లక్కీ లక్ష్?్మణ్' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో కూడా.. 'నా కొడకల్లారా ఇంటికి వచ్చి కొడతా' అని వార్నింగ్స్ ఇవ్వడం చేశా. ఇప్పుడు ఆ బలుపు మొత్తం తగ్గిపోయింది. సమయం రావాలంతే. అదే మొత్తం సెట్ చేస్తుంది. నాకు ఇప్పుడు టైమ్ వచ్చింది' 'చాలామంది బిగ్ బాస్ షోని తిట్టుకుంటారు కానీ.. అది నాకు చాలా నేర్పించింది. అక్కడ రియల్ గానే ఉన్నాను. బిగ్ బాస్ సీజన్ 4 బెస్ట్ అంటారు. గెలవాలనే తపన అక్కడ నేర్చుకున్నాను. ఇప్పుడు ఎలా ఉందో తెలియదు కానీ మా సీజన్ మాత్రం విలువలతో కూడిన సీజన్' అని సొహెల్ చెప్పుకొచ్చాడు. సొహెల్ మాటల బట్టి చూస్తే అతడు చెప్పింది అక్షరాలా నిజమేననిపిస్తుంది. ఎందుకంటే తొలి సీజన్ నుంచి ఇప్పటివరకు గెలిచిన ఎవరూ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేకపోయారు. పైపెచ్చు పూర్తిగా కనుమరుగైపోయారు కూడా. ఇకపై వచ్చే సీజన్లలో పాల్గొనే కంటెస్టెంట్స్ సొహెల్ మాటలు ఓసారి వింటే బెటర్ ఏమో?

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com